జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | గురువారం 31 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 287 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## తప్పు చేస్తే జగన్ అరెస్ట్ కావడం ఖాయం

- రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- మద్యం స్కామ్‌లో సింగిల్ టెండర్‌తో ఒకరే సప్లై చేశారు
- ఆన్‌లైన్ క్యాష్ పేమెంట్లు ఎందుకు తీసుకోలేదు
- రాయలసీమలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రాబోతున్నాయి

**అనంతపురం**

ఏపీలో మద్యం వ్యవహారంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పు చేస్తే తప్పకుండా అరెస్టవుతారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. మద్యం స్కామ్‌లో సింగిల్ టెండర్‌తో ఒకరే సప్లై చేశారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ క్యాష్ పేమెంట్లు ఎందుకు తీసుకోలేదంటూ - మిగతా3లో



## భారత్‌పై 25% సుంకాలు విధించిన ట్రంప్

- ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి
- "భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం.
- ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



## జీఎస్ఎల్‌వీ ఎఫ్16 ప్రయోగం సక్సెస్

- ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్‌వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది.
- నింగిలోకి వెళ్లిన నిస్సార్ ఉపగ్రహం భూమిని స్కాన్ చేయడం ప్రారంభించింది.
- చంద్రయాన్-4 ప్రయోగ పనులకు శ్రీకారం

## 'నో హెల్మెట్.. నో పెట్రోల్'..

- ఆ జిల్లాలో ఆగస్టు 1 నుంచే అమలు!
- ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ పంపుల వద్దకు వస్తే.. వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరించనుంది.
- మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లా యంత్రాంగం కీలక చర్యలకు సిద్ధమైంది.

# ఏపీ పెట్టుబడులకు స్వర్గధామం

పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం.. సింగపూర్ పర్యటన సూపర్ సక్సెస్

ముగిసిన చంద్రబాబు, లోకేష్ టూర్

ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు



**విజయవాడ**

సింగపూర్ పర్యటనలో చివరి రోజున దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు అయ్యారు. పెట్టుబడులతో రండి, అవకాశాలు అందుకోండని ఆయా కంపెనీల సీవోలకు ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. ఈ భేటీల సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ప్రాంతాల వారీగా సీఎం వారికి వివరించారు. ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలంటూ పారిశ్రామిక వేత్తలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. సింగపూర్, జులై 30: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని. వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో - మిగతా3లో


# ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

- లక్ష్మీనారాయణకు ధైర్యం చెప్పిన వైఎస్ జగన్
- గుత్తా లక్ష్మీనారాయణ తొలి నుంచి వైఎస్సార్‌సీపీ అభిమాని
- మరో వైపు స్థానిక డీఎస్పీ ఒకరు, ఏకంగా కులాన్ని ప్రస్తావించి.. కమ్మ కులంలో పుట్టి.. రెడ్డిలకు చెందిన పార్టీలో ఎందుకున్నావని దూషించారు

**తాడేపల్లి**

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పల్నాడు జిల్లాకు చెందిన పార్టీ నాయకుడు గుత్తా లక్ష్మీనారాయణ బుధవారం కలిశారు. సామాజిక వర్గం పేరిట ఆయన్ని టీడీపీ గుండాలు ఓవైపు.. మరోవైపు పోలీసులు సైతం వేధించగా.. భరించలేక ఆత్మహత్యాయత్నం చేశారు. అయితే అదృష్టవశాత్తూ ప్రాణాలతో - మిగతా3లో





## కాల్పుల విరమణకు పాక్ అడుక్కుంది

- పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రపంచానికి తెలియజేశాం
- పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం 'సిందూర్' పేరిట చేపట్టిన ఆపరేషన్‌తో ధ్వంసం చేసింది.
- కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదు
- భారత విదేశాంగ మంత్రి జై శంకర్

# జనాల్లోకి మంత్రులు

- 'మారండి లేకుంటే మార్చేస్తాను' అన్న సీఎం చంద్రబాబు హెచ్చరిక వారిలో గట్టిగానే పని చేస్తోంది
- మంత్రులు నేరుగా ప్రజల్లోకి వెళ్లడంతో పాటు కీలక ప్రకటనలు చేస్తున్నారు

**విజయవాడ**

ఏపీలోమంత్రులు ఒక రకమైన భయం కనిపిస్తోంది. వారిలో స్పష్టమైన మార్పు కనిపిస్తుండడం విశేషం. 'మారండి లేకుంటే మార్చేస్తాను' అన్న సీఎం చంద్రబాబు హెచ్చరిక వారిలో గట్టిగానే పని చేస్తోంది. మంత్రులు నేరుగా ప్రజల్లోకి వెళ్లడంతో పాటు కీలక ప్రకటనలు చేస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థి వైసీపీకి గట్టి హెచ్చరికలే జారీ చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రుల కదలికలు మారాయి. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎక్కువగా పాల్గొంటున్నారు. మారుమూల గ్రామాలకు సైతం వెళుతున్నారు. అయితే ఇదంతా సీఎం చంద్రబాబు హెచ్చరికల వల్లే సాధ్యమైందన్న టాక్ వినిపిస్తోంది. మారకపోతే మార్చేస్తాను అంటూ హెచ్చరికలే మంత్రులతో పని చేయిస్తున్నాయి అన్న టాక్ వినిపిస్తోంది. మంత్రుల దూకుడు చూస్తుంటే.. వారంతా సేఫ్ జోన్ లోకి వచ్చేందుకు ఆరాటపడుతున్నట్లు అర్థమవుతోంది. సోషల్ మీడియా వచ్చాక క్షణాల్లో వార్తలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణ పై తెగ ప్రచారం నడుస్తోంది. ఏకంగా ఎనిమిది మంది మంత్రులపై వేటు వేస్తారని టాక్ నడుస్తోంది. ఇలా తొలగింపు జాబితాలో ఉన్న మంత్రులు వీరేనంటూ నేరుగా ప్రకటిస్తున్నారు. దీంతో ఈ జాబితాలో ఉన్న మంత్రులు ఆందోళనకు గురవుతున్నారు. మంత్రి పదవి చేపట్టి ఏడాదికే పదవులు ఊడిపోతే.. తమ రాజకీయ జీవితానికే మాయని మచ్చగా మిగిలిపోతామని ఎక్కువమంది భయపడుతున్నారు. అందుకే కాలికి బలపం పట్టుకొని - మిగతా3లో





## ఏపీలో జీసీసీ ఏర్పాటు చేయండి

ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరిన మంత్రి నారా లోకేశ్

సింగపూర్ లో పర్యటిస్తున్న చంద్రబాబు, నారా లోకేశ్, ఇతర మంత్రులు

ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ భేటీ

విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచన

# అనూహ్య రీతిలో బ్రిటన్ గగనతలం మూసివేత

- నేషనల్ ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్ (ఎన్ఏటీఎస్)లో సాంకేతిక సమస్య
- బ్రిటన్ నుంచి బయలుదేరే అన్ని విమానాలు నిలిచిపోయిన వైనం
- లండన్ లోని ఆరు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం




## పెట్టుబడుల కోసం ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తే తప్పేంటి?

- ఏపీ హైకోర్టు
- విశాఖలో టీసీఎస్‌కు భూ కేటాయింపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ
- కాపులుప్పాడలో 20 ఎకరాలు రిజర్వు :

**విజయవాడ**

పెట్టుబడులు రాబట్టేందుకు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తే తప్పేం,టని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. కంపెనీల రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం - మిగతా3లో

# కాల్పుల విరమణకు పాక్ అడుక్కుంది

కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదని భారత విదేశాంగ మంత్రి జై శంకర్ పార్లమెంట్ వేదికగా మరోసారి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో భాగంగా బుధవారం రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని.. అందుకే పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని వ్యాఖ్యానించారాయన. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రపంచానికి తెలియజేశాం. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం 'సిందూర్' పేరిట చేపట్టిన ఆపరేషన్‌తో ధ్వంసం చేసింది. కాల్పుల విరమణకు పాకిస్థాన్ అడుక్కుంది. అంతేగానీ కాల్పుల విరమణలో ఏ దేశం మధ్యవర్తిత్వం వహించలేదు అని అన్నారాయన. ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఎలాంటి సంభాషణలు జరగలేదని జై శంకర్ వివరించారు. ఆ



సమయంలో చాలా దేశాలు దౌత్యానికి ముందుకొచ్చాయి. కానీ, జోక్యం సరికాదని ఆయా దేశాలకు చెప్పాం అని జైశంకర్ అన్నారు. "వాళ్లకు(ప్రతిపక్షాలకు) ఒక్కటే చెప్పదల్చుకున్నా.. ఏప్రిల్ 22 నుంచి జూన్ 16 మధ్య ఆ ఇద్దరు నేతలకు ఒక్క ఫోన్ కాల్ సంభాషణ జరగలేదు" అని స్పష్టం చేశారాయన. మే 9వ తేదీన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధాని మోదీకి ఫోన్ చేశారు. పాక్ నుంచి దాడులు జరగవచ్చని హెచ్చరించారాయన. అయితే అలాంటి పరిస్థితి వస్తే భారత్ నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉంటుందని మోదీ వాన్స్‌తో చెప్పారు. ఆర్టికల్ 370, సింధూ జలాల ఒప్పందం.. నెహ్రూ పాలనలో జరిగిన ఈ తప్పిదాలను మోదీ సర్కార్ ఇప్పుడు సరిదిద్దుతోంది. ఉగ్రవాదాన్ని గ్లోబల్ ఎజెండాలో చేర్చడం ప్రధాని మోదీ వల్లే సాధ్యమైంది అని జైశంకర్ అన్నారు. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని.. అందుకే పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని, పాక్ ఉగ్రవాదాన్ని విడిచిపెట్టేదాకా ఈ పరిస్థితి ఇలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారాయన.

# జీఎస్ఎల్వీ ఎఫ్16 ప్రయోగం సక్సెస్

**నెల్లూరు:** ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. దీంతో ఈ ప్రయోగం విజయవంతమైంది. నింగిలోకి వెళ్లిన నిస్సార్ ఉపగ్రహం భూమిని స్కాన్ చేయడం ప్రారంభించింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) తొలిసారిగా సంయుక్తంగా రూపొందించిన నాసా-ఇస్రో సింథటిక్ ఆపార్చర్ రాడార్ (నిసార్) అనే ఉపగ్రహం నిసార్ శాటిలైట్ జీఎస్ఎల్వీ ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. బుధవారం సాయంత్రం 5.40 గంటలకు ఈ ప్రయోగం ప్రారంభమైంది జియో సింక్రనస్ లాంచింగ్ వెహికల్ (జీఎస్ఎల్వీ ఎఫ్16) రాకెట్ ద్వారా 2,392 కేజీల బరువు కలిగిన నిసార్ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు ఇస్రో సైంటిస్టులు . 98.40 డిగ్రీల వంపుతో భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులోని సూర్య-సమకాలిక కక్ష్యలోకి నిసార్‌ను ప్రవేశపెట్టారు. భూగోళాన్ని పరిశోధించేందుకు ఎంతో దోహదపడే ఈ ఉపగ్రహం సుమారు 10 ఏళ్లు పాటు సేవలు అందిస్తుంది. భూ కదలికలను నిశితంగా పరిశీలించేందుకు... దాదాపు 11 వేల 200 కోట్ల రూపాయలతో వ్యయంతో నాసా, ఇస్రో సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి.

**భవిష్యత్తులో ఇస్రో-నాసా కలిసి మరిన్ని ప్రయోగాలు..**

ఈప్రయోగం సందర్భంగా ఇస్రో, నాసా బంధం బలపడి




రాబోయే కాలంలో మరో మూడు ప్రయోగాలను సంయుక్తంగా నిర్వహించేందుకు ఒప్పందం చేసుకున్నామని ఇస్రో చైర్మన్ డాక్టర్ కె.నారాయణన్ పేర్కొన్నారు. అలాగే, చంద్రయాన్-4 ప్రయోగ పనులకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. ఈ ఏడాది ఆఖరు నాటికి గగన్‌యాన్-1 పేరుతో ప్రయోగం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పీఎస్ఎల్వీ సిరీస్‌లో కూడా మరో నాలుగు ప్రయోగాలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## కోర్టు గది సరిపోదు.. క్రికెట్ స్టేడియం కావాలేమో..!

# సెంథిల్ బాలాజీ కేసులో సుప్రీం వ్యాఖ్యలు!

తమిళనాడు ప్రభుత్వం తీరుపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. మాజీ మంత్రి వీ సెంథిల్ బాలాజీ ప్రమేయం ఉన్న ఉద్యోగ కుంభకోణంపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి మాజీ మంత్రి డబ్బులు తీసుకున్నట్లుగా అభియోగాలు నమోదైన విషయం తెలిసిందే. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చి ధర్మాసనం తమిళనాడు సర్కారుపై మండిపడింది. ప్రభుత్వం కావాలనే విచారణను ఆలస్యం చేస్తున్నట్లుగా కనిపిస్తోందని మండిపడింది. ప్రభుత్వం కేసును మూసివేసేందుకు ప్రయత్నిస్తే.. న్యాయశాఖ అడ్డుకుందంటూ మందలించింది. ఈ కేసులో 2000 మంది నిందితులు, 500 మంది సాక్షులుగా ఉన్నారన్న ధర్మాసనం.. భారత్‌లో అత్యధిక మంది విచారణలో పాల్గొన్న కేసు ఇదే అవుతుందేమోనని వ్యాఖ్యానించింది. నిందితులందరికీ కోర్టు గది సరిపోదని.. ఓ క్రికెట్ స్టేడియం కావాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. నిందితుడు, సాక్షుల పూర్తి వివరాలు సమర్పించాలని సర్వోన్నత న్యాయస్థానం తమిళనాడు సర్కారును ఆదేశించింది. బాలాజీ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర్ నారాయణన్ విచారణకు హాజరయ్యారు. అన్నాడీఎంకే హయాంలో సెంథిల్ బాలాజీ రవాణాశాఖ మంత్రిగా పని చేశారు. ఆ సమయంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుంచి లంచం తీసుకున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఈ మేరకు ఆయనపై కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత ఆయన స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీలో చేరి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రవాణాశాఖ కేసులో ఆయనను ఈడీ 2023లో అరెస్టు చేసింది. దాదాపు ఏడాదికిపైగా ఆయన జైలులో




ఉన్నారు. బెయిల్‌పై వచ్చాక ఆయనకు స్టాలిన్ ప్రభుత్వం ఆయనను మంత్రిగా బాధ్యతలు అప్పగించింది. తాజాగా ఈ కేసు సుప్రీంకోర్టు వరకు చేరడంతో ఆయన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇంతకు ముందు ఈ కేసులో మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కుంభకోణంలో 2వేలమందికి పైగా నిందితులుగా పేర్కొంటూ.. బాలాజీకి సంబంధించిన కేసుల విచారణను ఆలస్యం చేయడానికి తమిళనాడు ప్రభుత్వం చేసిన ప్రయత్నంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. మనీలాండరింగ్ కేసులో బెయిల్ మంజూరైన కొద్దిరోజులకే తిరిగి మంత్రిగా నియమించడంపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. గత ఏడాది సెప్టెంబర్ 26న బెయిల్ రాగా.. 29న ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్టాలిన్ కేబినెట్‌లో గతంలో నిర్వహించిన శాఖలనే మళ్లీ కేటాయించారు.

# అప్పటిలోగా పాక్ లింకులేంటో చెప్పాలి

## గౌరవ్ గొగోయ్‌కు హిమంత హెచ్చరిక

**ఇంటర్నెట్‌డెస్క్:** పాకిస్థాన్‌తో లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ సతీమణికి ఉన్న సన్నిహిత సంబంధాలేమిటని అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ ప్రశ్నించారు. సెప్టెంబర్ 10వ తేదీలోగా ఆ వివరాలను బహిర్గతం చేయకపోతే.. ఆమెపై రాష్ట్రం ప్రస్తుతం జరుపుతున్న దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థకు బదిలీ చేస్తానని హెచ్చరించారు. ఇప్పటికే ఈ విషయంలో లోతైన విచారణ అవసరమని భావించి.. తమ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిందన్నారు. దీనిని ఈ ఏడాది ద్వితీయార్థంలో ఎన్ఐఏకు బదిలీ చేయాలని సూచిస్తానని చెప్పారు. గొగోయ్ సతీమణి ఎలిజిబెత్ కోల్‌బర్న్ పాకిస్థాన్‌ను పలు మార్లు సందర్శించారని భాజపా ఆరోపించింది. అంతేకాదు.. ఆ దేశ జీతం పై పనిచేస్తున్నారంటూ విమర్శించింది. పార్లమెంట్‌లో కూడా ఈ



అంశం చర్చకు వచ్చింది. దీనిపై గౌరవ్ కూడా సమాధానం చెబుతూ "ప్రధాని మోదీ పాక్‌కు వెళ్లకముందే ముందే అక్కడికి వెళ్లాను. ఆ విషయాన్ని ఆయన (అమిత్‌షా) ఎందుకు ప్రస్తావిస్తున్నారో తెలియడంలేదు" అని పేర్కొన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను దాచిపెడుతోందని పేర్కొన్నారు. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ మన దేశంపై పాక్ కుట్రలను సాగనివ్వకూడదని గౌరవ్ గొగొయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం సభలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడారు. పహల్గాంకు ఉగ్రవాదులు ఎలా రాగలిగారో ప్రభుత్వం చెప్పలేదన్నారు. ఆపరేషన్లో మనం ఎన్ని విమానాలు కోల్పోయాం? సైనిక చర్య నిలిపివేతకు ఎవరి ముందు మోదీ లొంగిపోయారు? పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను స్వాధీనం చేసుకునేది ఎప్పుడు?.. అనేవి వివరించాలని డిమాండ్ చేశారు. దేశానికి, సైన్యానికి అనుకూలంగానే తాము మాట్లాడుతున్నామని, శత్రువులుగా మాత్రం తమను పరిగణించవద్దని అన్నారు. ఈ వ్యాఖ్యల తర్వాత హిమంత బిశ్వశర్మ హెచ్చరికలు వెలువడటం గమనార్హం.

## భారత్‌పై 25% సుంకాలు విధించిన ట్రంప్

**ఇంటర్నెట్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలకు ఉపక్రమించారు. మన దేశ వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు చెప్పారు. అమెరికా వస్తువులపై



భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్నారు. "భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. ఏ దేశంలో లేని విధంగా వాణిజ్యపరంగా అక్కడ అడ్డంకులున్నాయి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తోంది. ఉక్రెయిన్‌పై దాడులను ప్రపంచమంతా ఖండిస్తోంది. భారత్, చైనాలు మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నాయి. అందుకే భారత్‌పై 25శాతం సుంకాలు అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి" అని 'ట్రూత్ సోషల్' వేదికగా ప్రకటించారు. ఇటీవల భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన ట్రంప్.. ఆగస్టు 1ని డెడ్‌లైన్‌గా విధించిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి ఏప్రిల్‌లోనే ప్రకటన చేసినప్పటికీ.. చర్చల కోసం వీటి అమలుకు గడువు ఇచ్చారు. ఇక భారత్‌పై సుంకాల విషయంలో ఇటీవల స్కాట్లాండ్ పర్యటన సందర్భంగా మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా భారత్ సుంకాలు విధిస్తోందని, అలా చేయడం తగదన్నారు.

## 'నో హెల్మెట్.. నో పెట్రోల్'




**ఇంటర్నెట్ డెస్క్:** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల్ని నియంత్రించేందుకు మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్ జిల్లా యంత్రాంగం కీలక చర్యలకు సిద్ధమైంది. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకుండా పెట్రోల్ పంపుల వద్దకు వస్తే.. వారికి ఇంధనం నింపేందుకు అనుమతి నిరాకరించనుంది. ఈ నిర్ణయం ఆగస్టు 1 నుంచే అమలులోకి వస్తుందని అధికారులు బుధవారం వెల్లడించారు. మంగళవారం జరిగిన సమావేశంలో రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ఆదేశాల మేరకు ఈ ఉత్తర్వులను బుధవారం జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించేలా, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్టులు పెట్టుకొనేలా ఇండౌర్‌లో ఓ క్యాంపెయిన్ చేపట్టాలని సప్రే ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు ఆగస్టు 1 నుంచి ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌లేకుండా వస్తే పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిరాకరించనున్నట్లు ఇండౌర్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశిష్ సింగ్ తెలిపారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే.. సంబంధిత పెట్రోల్ బంకులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఏడాది జైలు శిక్ష లేదా రూ.5వేల జరిమానా లేదా రెండూ ఉండే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇండౌర్ రోడ్లపై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఉల్లంఘనులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసిన నేపథ్యంలో ఇండౌర్ జిల్లా యంత్రాంగం కఠినచర్యలకు ఉపక్రమించింది.

## సింధూ నదిలో పడిపోయిన ఐటీబీపీ బస్సు..

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ఐటీబీపీ(ఇండో-టిబెటియన్ బోర్డర్ పోలీసులు) ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. వర్షాల కారణంగా అదుపు తప్పి సింధూ నదిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో పోలీసు సిబ్బందికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వివరాల ప్రకారం.. జమ్మూకశ్మీర్‌లోని గండేర్‌బల్ జిల్లాలో ఐటీబీపీ సిబ్బంది ప్రయాణిస్తున్న బస్సు అదుపు తప్పి సింధూ నదిలో పడిపోయింది. ఈ ప్రమాదం నుంచి సిబ్బంది, బస్సు డ్రైవర్ తప్పించుకున్నారు. అతి కష్టం మీద వారంతా బయటకు వచ్చారు. గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం కారణంగా సింధూ నది నీటిలో బస్సు మునిగిపోయింది. అయితే, భారీ వర్షాల కారణంగా వాహనం అదుపుతప్పినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో సిబ్బందికి సంబంధించిన గన్స్, వస్తువులు నీటిలో కొట్టుకుపోయాయి. ఇప్పటి వరకు మూడు గన్స్‌ను వెతికిపట్టుకున్నట్టు సమాచారం. ఇక, ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.



## కాంగ్రెస్ రెండుగా చీలిపోయింది

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజేయంద్ర



కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత కలహాలు రోజురోజుకు పెరుగుతున్నట్లుగా ఊహాగానాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర చేసిన వ్యాఖ్యలతో ఆ రాష్ట్ర రాజకీయాలు వేడేక్కాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్గత కలహాలను ఎదుర్కొంటోందని, పార్టీ రెండు వర్గాలుగా విడిపోయిందన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇప్పుడు ఎమ్మెల్యేల విశ్వాసాన్ని కోల్పోయారని, పార్టీలో భారీ గొడవ జరుగుతోందన్నారు. ఈ దీపావళికి కాంగ్రెస్‌లో పెద్ద ఊహించని ఘటన జరుగుతుందని ఆయన జోష్యం చెప్పారు. మేము ముందు నుంచీ చెబుతున్నామని విజయేంద్ర అన్నారు. మనకు వస్తున్న వార్తలు కాంగ్రెస్ పార్టీలో అంతా బాగాలేదని స్పష్టంగా చెబుతున్నాయన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోవచ్చు.. కానీ కాంగ్రెస్ అంతర్గత యుద్ధం ఇప్పుడే మొదలవుతుందన్నారు. అభివృద్ధి పనుల విషయంలో చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎంపై ఆగ్రహంగా ఉన్నారన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌ను సీఎంగా చేయాలని కోరుకుంటున్నారని.. మరికొందరు ఏసీసీఐ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను కోరుకుంటున్నారన్నారు. కొందరు ఎమ్మెల్యేలు సిద్ధరామయ్యనే కొనసాగాలని అంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నిట్టనిలువునా చీలిపోయిందని.. ఎమ్మెల్యేలను ఒప్పించేందుకు సీఎం తమ ప్రాంతాల్లో రూ.50కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రకటించారని.. అయితే, ఇప్పటి వరకు ఆ నిధులు విడుదల కాలేదన్నారు. గత కొంతకాలంగా కర్నాటక కాంగ్రెస్‌లో సీఎం పీఠం మార్పులు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

# ఏపీ పెట్టుబడులకు స్వర్గధామం

-మొదటిపేజీ తరువాయి

వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి. కీలక కంపెనీలుగా ఉన్న కేపిటల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మండాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమాసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు.రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కేపిటల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్పేస్లు ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కేపిటల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

డాల్ఫిన్ సిటీ.. బొటానికల్ గార్డెన్

మండాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నాము.. వాటిల్లో మండాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు.ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-సాఎంబిసి మేనేజింగ్



ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఏరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామిక కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హోల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పొరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఓటీఐ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హోల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఒఖఎఐతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

లాజిస్టిక్ పార్క్ కు లైన్ క్లియర్

సింగపూర్ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేష్ పలు కంపెనీల సీఈవోలతో భేటీ అవుతున్నారు. ఇందులో బుధవారం క్యాపిటాల్యాండ్ అఖా సంజీవ్ దాస్ గుప్తాతో ఆయన భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఏఐఎ స్థిరమైన పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తున్నందున విశాఖలోని డేటా సెంటర్‌లను వారి క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ద్వారా పునరుత్పాదక శక్తితో పూర్తిగా శక్తివంతం చేయవచ్చని చెప్పారు. సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ కంపెనీలు వైజాగ్ వంటి టైర్ 2 నగరాలకు తరలివస్తున్న నేపథ్యంలో వైజాగ్, విజయవాడలో ఎ సాఫ్ట్‌వేర్ పార్కులు, మిశ్రమ అభివృద్ధి నమూనాల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలోని కీలకమైన పారిశ్రామిక కారిడార్‌లలో పారిశ్రామిక గిడ్డంగులు పారిశ్రామిక పార్కుల ఏర్పాటు చేయాలని కోరారు.మంత్రి విజ్ఞప్తిపై క్యాపిటా ల్యాండ్ సీఈఓ సంజీవ్ దాస్ గుప్తా స్పందిస్తూ.. ఫ్లేషన్ గ్లోబల్ స్పేసెస్‌తో కలిసి పనిచేస్తున్న క్యాపిటాలాండ్.. శ్రీ సిటీ సమీపంలో 400 కోట్ల రూపాయల పెట్టుబడితో ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ పార్కును స్థాపించాలని భావిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా దాదాపు 5వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు ఊటా.నం. 39, తేదీ. 25-03-2025లో పేర్కొన్న ప్రతిపాదిత భూసేకరణ నుండి మొత్తం 110 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తమ భూమిని మినహాయించాలని కోరారు. ఒఖఎఐఎ ద్వారా శ్రీసిటీకి కేటాయింపు కోసం కొల్లడం గ్రామంలో భూసేకరణకు ఇచ్చిన ప్రకటనలో సర్వే నంబర్లు 3 నుండి 153 వరకు తమ సంస్థ భూములు ఉన్నాయని తెలిపారు. ఒఖఎఐఎ అధికారులతో మాట్లాడి క్యాపిటాల్యాండ్ సమస్యను పరిష్కరిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

# రాజమండ్రిలో ఫ్యామిలీ మల్టీప్లెక్స్

**రాజమండ్రి :** ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో సినిమా చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. ప్రకృతి వేదిక అనే సంస్థ దేశంలోనే మొదటిసారిగా, కొత్తగా విడుదలయ్యే సినిమాలను కూడా చూపించే ప్రైవేట్ సినిమా థియేటర్లను ప్రారంభించింది. ఇవి కేవలం ఫ్యామిలీలు, ఫ్రెండ్స్ గ్యాంగ్స్ కోసం ప్రత్యేకంగా బుక్ చేసుకోవచ్చు. ఇది సినిమా చూసే అనుభవాన్ని పూర్తిగా మార్చబోతోంది. క్యూబ్ సినిమా టెక్నాలజీస్‌తో కలిసి, ప్రకృతి వేదిక తమ కాంప్లెక్స్‌లోనే రెండు ప్రత్యేకమైన 20 సీట్ల లగ్జరీ థియేటర్లను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో ఒక వైపు సొంతంగా సినిమా చూస్తున్నామనే ఫీలింగ్, మరోవైపు కొత్త సినిమా మొదటి రోజు చూసే థ్రిల్ రెండూ ఉంటాయి. ఈ కొత్త కాన్సెప్ట్‌ను మినీ మల్టీప్లెక్స్ అని పిలుస్తున్నారు. ఇందులో రెండు వేర్వేరు స్క్రీన్‌లు ఉంటాయి. ఒక్కో స్క్రీన్‌ను ఒకే కుటుంబం లేదా ఒకే గ్రూప్ బుక్ చేసుకోవచ్చు. దీనివల్ల ప్రేక్షకులు కొత్త సినిమాలను జనాల రద్దీ లేకుండా, వాళ్ల సౌకర్యంగా చూడొచ్చు. డిజిటల్ సినిమా సొల్యూషన్స్‌లో ముందున్న క్యూబ్ సినిమా టెక్నాలజీస్‌తో కలిసి ఈ పని చేయడం వల్ల, ఇక్కడ సినిమా హాల్‌లో ఉండే అద్భుతమైన సౌండ్, పిక్చర్ క్వాలిటీతో పాటు, సినిమా డిస్ట్రిబ్యూటర్ల నెట్‌వర్క్‌తో నేరుగా అనుసంధానమై ఉంటుంది. భారతదేశ వినోద మార్కెట్‌లో ఇది ఒక పెద్ద మార్పు. చాలా చోట్ల ప్రైవేట్ స్క్రీనింగ్ రూమ్‌లు ఉన్నా, వాటిలో సొంతంగా ఓటీటీ నుంచి తెచ్చుకున్న సినిమాలు మాత్రమే చూడగలం. కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి సినిమాలను వాణిజ్యపరంగా ప్రదర్శించడానికి లైసెన్స్ పొందిన మొదటి సంస్థ ప్రకృతి వేదిక. అంటే, డిస్ట్రిబ్యూటర్లు విడుదల చేసే కొత్త సినిమాలను చట్టబద్ధంగా ఇక్కడ చూపించవచ్చు. ప్రకృతి వేదిక వ్యవస్థాపకుడు జి.వి. శ్రీరాజ్ మాట్లాడుతూ.. "ఈ కమర్షియల్ లైసెన్స్ పొందడం, క్యూబ్ సినిమా లాంటి పెద్ద సంస్థతో కలిసి పని చేయడం చాలా ముఖ్యం. దీనివల్ల మేము అధికారికంగా సినిమా డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో భాగమయ్యాం. దేశంలోనే ఈ లెవల్లో మొదటిసారిగా, చట్టబద్ధమైన, మంచి క్వాలిటీ ఉన్న సినిమా చూసే అనుభవాన్ని అందిస్తున్నాం" అని చెప్పారు. కుటుంబాలు, స్నేహితుల బృందాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారతదేశంలో ఇది మొట్టమొదటి కమర్షియల్ థియేటర్. అంతేకాదు, థియేటర్ లోపల ఆహారంతో పాటు ఆల్కహాల్ అందించడానికి కూడా ఏపీ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నుంచి లైసెన్స్ పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ప్రస్తుతం పరిశీలనలో ఉంది. ఈ ప్రాజెక్టును నడిపించే వ్యక్తి జి.వి. శ్రీరాజ్. క్యూబ్ సినిమాతో కలిసి కొత్త సినిమాలను ప్రదర్శించే ఈ ప్రాజెక్టును ఆయనే ప్రారంభించారు. ఆయనకు బిజినెస్, టెక్నాలజీ, ప్రజా సంబంధాలపై మంచి అవగాహన ఉంది. మాజీ ఎంపీ జి.వి. హర్ష కుమార్ కుమారుడు కావడంతో, ఆయనకు ప్రాంతీయ పరిపాలన, రాజకీయాలపై మంచి పట్టు ఉంది. శ్రీరాజ్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక కాంగ్రెస్ నాయకుడు, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కూడా పాల్గొన్నారు.శ్రీరాజ్ కంప్యూటర్ సైన్స్‌లో బీ.టెక్, ఇంగ్లాండ్‌లోని లీడ్స్ మెట్రోపాలిటన్ యూనివర్సిటీ నుండి ఎంబీఏ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఓ పొలిటికల్ సైన్స్ నుండి ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో డిగ్రీ చేశారు. ఈ ప్రాజెక్ట్ సోషల్ మీడియాలో యూట్యూబర్ అన్విత ఫ్లాగ్స్ ద్వారా చాలా పాపులర్ అయింది. అన్విత జి.వి. శ్రీరాజ్ భార్య. ఈ థియేటర్లు ప్రకృతి వేదిక కాంప్లెక్స్‌లో భాగంగా ఉన్నాయి. ఇక్కడ ఎ3 ఫుడ్ కోర్ట్, ఒక మంచి స్విమ్మింగ్ పూల్, పెళ్లిళ్లు, పార్టీలు, కార్పొరేట్ ఈవెంట్‌ల కోసం పెద్ద ఇండోర్, అవుట్‌డోర్ హాళ్లు కూడా ఉన్నాయి. ఇప్పుడు మొత్తం 20 సీట్ల థియేటర్లను బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంది.

# నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలపై నిఘా

**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో బయటపడిన నకిలీ సంతానోత్పత్తి కేంద్రం స్కామ్ తీవ్ర సంచలనంగా మారింది. దానితో రాష్ట్రంలో సంతానోత్పత్తి సేవలందిస్తున్న పలు కేంద్రాల(ఫెర్టిలిటీ సెంటర్స్ ) పని తీరును క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను అందించాలని ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కేంద్రంగా సంతానోత్పత్తి సేవలందిస్తున్న ఒక ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో ఆసుపత్రుల స్థాపనకు డిఎమ్ హెచ్ ఒ లు ( డిస్ట్రిక్ట్ హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్స్ అనుమతులు మంజూరు చేస్తారుతదనంతరం నిర్వహణ నియమాల మేరకు పని చేసే విషయాన్ని కూడా డిఎమ్‌హెచ్‌ఒలు పర్యవేక్షించి, నియమాలను ఉల్లంఘించే ఆసుపత్రులపై తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారుఅధికారిక సమాచారం మేరకు రాష్ట్రంలో పని చేస్తున్న సంతానోత్పత్తి కేంద్రాల సంఖ్య , గూగుల్ ద్వారా వెతికినపుడు వచ్చిన ఫెర్టిలిటీ సెంటర్ల సంఖ్యలో వ్యత్యాసమున్నట్లు ప్రభుత్వానికి తెలిసింది. రాష్ట్రంలో డిఎమ్‌హెచ్‌ఒలు మొత్తం ఎన్ని కేంద్రాలకు అనుమతులిచ్చారు, అనుమతులు లేకుండా ఎన్ని పనిచేస్తున్నాయి, 2024-25 లో ఆయా జిల్లాల్లో ఎన్ని కేంద్రాలను పరిశీలించారు, లైసెన్స్ లేకుండా పనిచేస్తున్న కేంద్రాలు ఎన్ని తేలాయి, ఆయా ఫెర్టిలిటీ సెంటర్ల పనితీరుపై ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారు , ఎన్ని కేంద్రాలకు అనుమతులను నిరాకరించారు, నియమాలమేరకు ఈ ఫెర్టిలిటీ సెంటర్లు పనిచేసేలా చూడటానికి ఏమి చేపట్టారు అనే అంశంపై సమగ్ర నివేదికను అందించాలని మంత్రి



సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు ఎన్ టీ ఆర్ జిల్లా డి ఎమ్ హెచ్ ఓ విజయవాడలో పనిచేస్తున్న యూనివర్సల్ హెల్త్ కేర్ సెంటర్ పై తమ బృందంతో కలసి తనిఖీకి వెళ్లగా ఆ కేంద్రం మూసి ఉన్నట్లు డి ఎమ్ హెచ్ ఓ డా. సుహాసిని మంత్రి కార్యాలయానికి తెలిపారు. అక్రమాల ఆరోపణలతో అరెస్ట్ అయిన డా. నమ్రత పేరిటనే యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ మంజూరు అయిందని, తనిఖీ సమయానికి ఆ సెంటర్ సిబ్బంది ఎవరు లేకుండా మూసి ఉండటం అనుమానాలకు దారి తీస్తోందని, ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపడతామని డిఎమ్ హెచ్ ఓ తెలిపారు. జరుగుతున్న పరిణామాలతో రాష్ట్రంలో ఎన్ని నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలు ఉన్నాయో అన్న అనుమానం ప్రజల్లో కలుగుతోంది. అయితే పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి నకిలీ ఫెర్టిలిటీ సెంటర్లపై కొరడా తీసుకుంటామని వైద్యశాఖ హామీ ఇస్తోంది.

## తప్పు చేస్తే జగన్ అరెస్ట్ కావడం ఖాయం

-మొదటిపేజీ తరువాయి

ఆయన సందేహం వ్యక్తం చేశారు. బుధవారం అనంతపురం జిల్లాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విలేకర్లతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చిట్ చాట్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రాయలసీమలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. టమోటాకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సైతం రాయలసీమకు రానుందని చెప్పారు. రాయదుర్గంలో సాగయ్యే వంకాయకు రుచి బాగా ఉంటుందన్నారు. అలాగా టమోటా రైతులు కూడా విభిన్నంగా పండించేందుకు ట్రై చేయాలని చెప్పారు. రెండో పంట వరి వేయకుండా వేరే పంట వేస్తే రైతులకు మేలు జరిగే అవకాశముందన్నారు. అయితే అనంతపురంలో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ రావడం మంచి పరిణామమని పేర్కొన్నారు. క్వినోవా మంచి రేటు ఉండడంతో కొంత మంది క్వినోవా వేస్తున్నారు. కానీ మన దగ్గర అది పనికి రాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అభిప్రాయపడ్డారు. చిత్తూరు పాడి రైతులకు మంచి ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కొంత మంది పాడి పరిశ్రమని శాసిస్తున్నారని ఆరోపించారు. ఇక బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న ప్రాంతాల్లో గొడవలు రావడమనేది సహజమన్నారు. తెలుగుదేశం పార్టీతో తమకు సహజ సిద్ధమైన పొత్తు ఉందని గుర్తు చేశారు. మరోవైపు ఇక్కడి ప్రజలు రెండు మైండ్ సెట్లతో ఉన్నారన్నారు. వారి మైండ్ సెట్ మార్చాల్సిన అవసరం అయితే లేదని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆయన పర్యటిస్తున్నారు. ఆ క్రమంలో ప్రస్తుతం ఆయన రాయలసీమలో పర్యటిస్తున్నారు. మంగళవారం కర్నూలు జిల్లాలో ఆయన పర్యటించారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ తప్పదని ఆయన స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## ఆత్మస్థైర్యం కోల్పోవద్దు..

-మొదటిపేజీ తరువాయి

బయటపడ్డారాయన. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం పెదనెమలిపురికి చెందిన గుత్తా లక్ష్మీనారాయణ తొలి నుంచి వైఎస్సార్‌సీపీ అభిమాని. అయితే ఆ పార్టీలో కొనసాగడం జీర్ణించుకోలేక పోతున్న పెదనెమలిపురి టీడీపీ నాయకులు, రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆయనను తీవ్రంగా వేధించడంతో పాటు, ఒకసారి దాడి చేసి చేయి కూడా విరగ్గొట్టారు. ఇదే విషయాన్ని ఆయన జగన్‌కు తెలిపారు. మరో వైపు స్థానిక డీఎస్పీ ఒకరు, ఏకంగా కులాన్ని ప్రస్తావించి.. కమ్మ కులంలో పుట్టి.. రెడ్లకు చెందిన పార్టీలో ఎందుకున్నావని దూషించారని, దీంతో తీవ్ర మనస్తాపం చెందిన తాను, పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించానని చెప్పారు. దీర్ఘకాల చికిత్స అనంతరం కాస్త కోలుకున్నాకే జగన్‌ను కలిసేందుకు వచ్చానని చెప్పారాయన. లక్ష్మీనారాయణ యోగక్షేమాలు విచారించిన వైఎస్ జగన్.. ఆయనకు ధైర్యం చెప్పారు. ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంఛార్జ్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి, పార్టీ యువజన విభాగం కార్యదర్శి పి.శివారెడ్డి తదితరులు జగన్‌ను కలిసినవాళ్లలో ఉన్నారు.

## జనాల్లోకి మంత్రులు...
## సీనియర్లు చివరి ప్రయత్నాలు

-మొదటిపేజీ తరువాయి

మరి నియోజకవర్గాల్లో తిరుగుతున్నారు. తమ జిల్లాల్లో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే నిత్యం నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదికలు ఇస్తున్నాయి. దీంతో తామంతా సేఫ్ జోన్ లోకి వస్తామని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు ప్రస్తుతం రాష్ట్రమంతటా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో మంత్రులంతా పాల్గొంటున్నారు. మహిళా మంత్రులు సైతం ఉత్సాహంగా హాజరవుతున్నారు. ఈ శాఖ, ఆ శాఖ అన్న తేడా లేకుండా.. అన్ని శాఖల మంత్రులు ప్రజల్లోకి వస్తున్నారు. ప్రస్తుతం ఏపీ క్యాబినెట్లో 24 మంది మంత్రులు ఉన్నారు. అందులో జనసేన నుంచి ముగ్గురు, బిజెపి నుంచి ఒకరు ఉన్నారు. మిగతా 19 మంది తెలుగుదేశం పార్టీకి చెందిన వారే. అయితే ప్రధానంగా ఉత్తరాంధ్ర నుంచి ఓ ఇద్దరూ.. ఉభయగోదావరి జిల్లాల నుంచి మరో ఇద్దరూ.. కోస్తాంధ్ర పరిధిలో మరో ఇద్దరు.. రాయలసీమ నుంచి ఇద్దరు మంత్రులు సర్వేల్లో వెనుకబడ్డారని.. వీరందరిపై వేటు వేస్తారని సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సీనియర్లు సైతం ఎవరికి వారుగా మంత్రి పదవులు దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇదంతా మంత్రుల్లో కలవరం పెంచేలా ఉంది. అందుకే సీఎం ఆదేశించినట్లు ప్రజల మధ్యకు వెళ్లేందుకు సూపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని వాడుకుంటున్నారు.ప్రస్తుతం సీనియర్ మంత్రులుసైతం చురుగ్గానే పాల్గొంటున్నారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి హెచ్చరికలే పంపుతున్నారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబుతో పాటు మరో ముగ్గురు మంత్రులు సింగపూర్ పర్యటనలో ఉన్నారు. దీంతో మిగిలిన 16 మంది మంత్రులు జిల్లాల పర్యటనలో బిజీగా ఉన్నారు. మంత్రివర్గ విస్తరణ ప్రచారం ఒకవైపు.. సీనియర్ల ప్రయత్నాలు ఇంకోవైపు వారిలో కలవరానికి గురిచేస్తున్నాయి. అందుకే రెడ్, ఆరెంజ్ జోన్ నుంచి గ్రీన్ జోన్లోకి వచ్చేందుకు మంత్రులు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. కనీసం ఆరెంజ్ జోన్లోకి వచ్చినా.. తాము సేఫ్ జోన్ లోకి వస్తామని భావిస్తున్నారు. చూడాలి వారి ప్రయత్నాలు ఎంత వరకు వర్క్ అవుతాయో..?

## జగన్ లో మార్పు ఏంటో

**విజయవాడ :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ నేతలతో సమావేశం అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన నుదుటన బొట్టుతో రావడం చాలా మందిని ఆశ్చర్య పరిచింది. పూజల్లాంటివి ఏమైనా చేసిన తర్వాత పురుషులు ఇలా బొట్టు పెట్టుకుంటారు. లేకపోతే ఆలయానికి వెళ్లినప్పుడు పెట్టుకుంటారు. ఇతర సందర్భాల్లో పెట్టుకోవడం తక్కువ. కానీ అలా ఆలయానికి లేదా పూజలు చేసి రావడం ఉండదు. అందుకే ఆయన బొట్టు ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షించింది. పీఏసీ భేటీలో జగన్ కీలక ప్రకటనలు చేశారు. పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ వేధింపులు, అన్యాయం జరిగినా వెంటనే యాప్‌లో నమోదు చేయొచ్చునని తెలిపారు. తగిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయొచ్చునని కంప్లైంట్ అప్‌లోడ్ అయ్యాక మన డిజిటల్ సర్వర్‌లోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫిర్యాదులను పరిశీలిస్తామని.. ఫిర్యాదులను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయమని భరోసా ఇచ్చారు. చంద్రబాబు ఏదైతే నాటారో అదే చెట్టవుతుంది.. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు. పార్టీ సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారన్నారు. ఇదే సాంప్రదాయం కొనసాగితే టీడీపీలో అందరూ జైలుకెళ్లాల్సిందేనని హెచ్చరించారు. మిథున్‌రెడ్డి అరెస్ట్ బాధాకరమని.. రాష్ట్రంలోని అంశాలకు మిథున్‌రెడ్డికి ఏం సంబంధం ఉందన్నారు. మిథున్ రెడ్డి తండ్రి పెద్దిరెడ్డి ఆ శాఖను చూడలేదని.. కేవలం వేధించాలన్న ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. చంద్రబాబు కంట్లో చెవిరెడ్డి నలుసులా మారాడని.. అందుకే తప్పుడు కేసు పెట్టి చెవిరెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. చెవిరెడ్డి కొడుకును కూడా జైల్లో పెట్టాలని కుట్ర పన్నారన్నారు. నందిగం సురేష్ సాధారణ స్థాయి నుంచి ఎంపీగా ఎదిగారు -గట్టిగా ప్రశ్నిస్తున్నాడని 191 రోజులు జైల్లో పెట్టారు. కాకాణిపై కూడా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. ఇప్పుడు మళ్లీ మాజీ మంత్రి అనిల్‌పై తప్పుడు కేసు పెట్టారన్నారు. లేని అక్రమాలు చూపి తప్పుడు కేసులు పెడుతున్నారు - పార్టీలో క్రియాశీలకంగా ఉన్నవారిపై కేసులు పెడుతున్నారని ప్రజల తరఫున ప్రశ్నించకుండా చేయాలనేదే బాబు ఉద్దేశమని జగన్ అన్నారు. రాష్ట్రంలో అసలు పరిపాలన కనిపించడం లేదన్నారు. సూపర్ సిక్స్ సహా ఏ హామీ అమలు చేయలేదని.. పాలనలో ఘోర వైఫల్యం చెందారు కాబట్టే ఈ తప్పుడు కేసులు అని ఆరోపించారు. మాజీ మంత్రి రోజాపై తీవ్రంగా దుర్భాషలాడారు.. టీడీపీ మహిళ, జడ్పీ ఛైర్ పర్సన్ హారికపై నేరుగా దాడులు చేశారన్నారు. వైసీపీలో ఉన్న మహిళలకు ఆత్మగౌరవం ఉండదా అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. నల్లపురెడ్డిపై హత్యాయత్నమే లక్ష్యంగా దాడులు చేశారు. మాజీ ఓఎం పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లలేకపోతున్నారు - ఏకంగా సీఐ గన్ చూపి భయపెట్టే ప్రయత్నం చేశారు- కొంతమంది పోలీస్ అధికారులు టీడీపీలో భాగస్వామ్యం అయ్యారని ఆరోపించారు.

# సంపాదకీయం

## ధర్మస్థలలో ధర్మం లేదా


ధర్మస్థల. ఇదొక కర్ణాటక తిరుమల. కొండల్లో వెలసిన ఈ మంజునాథ స్వామి ఆలయానికి విశేషమైన చరిత్ర. అలాంటి చారిత్రక ఆధ్యాత్మిక కేంద్రంలో వరుస హత్యలు. అందునా మహిళలు, యువతులు, మైనర్ బాలికలున్నారా? ఒక సఫాయి కార్మికుడు చెబుతున్న సాక్ష్యం ద్వారా అసలేం జరుగుతోంది? ఈ మొత్తం ఉదంతం ద్వారా వెలుగులోకి వస్తోన్న కఠిన వాస్తవాలేంటి?1995- 2014 మధ్య కాలంలో.. తాను తన చేతుల మీదుగా కొన్ని వందలాది శవాలను నేత్రావతీ పరిసర ప్రాంతాల్లో ఖననం చేశానని అంటాడు. ఈ పక్కనే ఉన్న అడవుల్లో కొన్ని మృతదేహాలను దహనం కూడా చేశాననీ చెప్పుకొచ్చాడు. మరి కొన్ని మృతదేహాలను తాను నదిలో పాడేశానని అనడం విన్న పోలీసులకు మొదట అర్థం కాలేదు. బెళ్తంగడి న్యాయస్థానంలో కూడా వాంగ్మూలం ఇచ్చాడు. దీంతో ఒక్కసారిగా ఈ వార్త రాష్ట్ర వ్యాప్త సంచలనంగా మారింది. సీఎంని కలిసిన సుప్రీం రిటైర్డ్ జడ్జ్. ఇతడిచ్చిన వాంగ్మూలంతో ఒక యూట్యూబర్ వీడియో రూపొందించడంతో.. అది అర మిలియన్ వ్యూస్ పోయింది. దీనిపైనా కేసు బుక్ అయ్యింది. ఆ సరికే అది జనబాహుళ్యంలోకి విస్తృతంగా వెళ్లడంతో.. ఈ కేసు, దాని వివరాలు తీవ్ర ప్రకంపనలు నమోదు చేయడం మొదలైంది. అదెలాగంటే సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి గోపాల గౌడ సీఎం సిద్ధరామయ్యను కలసి.. ఈ కేసు దర్యాప్తు ముమ్మరం చేయాలని కోరారు. ఇందులో మహిళలు, యువతులు, మైనర్ బాలికలు సైతం ఉండటం గుర్తించిన కర్ణాటక మహిళా కమిషన్ సైతం ప్రభుత్వాన్ని దర్యాప్తు పై ఒత్తిడి చేసింది. ఆలయ ధర్మకర్తలు జైన్లు, శివుడికి వైష్ణవ పూజలు జరిగే ధర్మస్తల. ఈ మాజీ సఫాయి కార్మికుడు చెప్పినదంతా ఎలా నమ్మాలి? కొన్నేళ్ల తరబడి ఎంతో నిష్టాగరిష్టతలతో తులతూగుతున్న ఆలయ ప్రాంతానికి ఇంతటి అప్రదిష్ట మూటగట్టడమా? దానికి తోడు ఈ ఆలయ ప్రాంతం పేరే దర్మస్థల. ఇక్కడ ధర్మ దేవత ధర్మాన్ని నాలుగు పాదాలా నడిపిస్తుందని అంటారు. ఇదొక ఆధ్యాత్మిక త్రివేణీ సంగమం. ఆంధ్రకు వెంకటేశ్వరస్వామి వారు ఎలాగో కర్ణాటకలో మంజునాథ స్వామి వారు అలాగ. ఇక్కడ వంశపారంపర్య ధర్మకర్తగా ఎంపీ వీరేంద్ర హెగ్డే ఉన్నారు. ఈయన ఇక్కడ దాదాపు ఒక సమాంతర న్యాయ వ్యవస్థను నడుపుతారు. ఈ ఆలయం ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లో విద్య, వైద్య సేవలు విశేషంగా అందుతాయి. కుటుంబ- వ్యాపార- ఇతర సమస్యలేవైనా వస్తే ఈ ప్రాంతానికే తలపెద్దగా భావించే హెగ్డే దగ్గరకొచ్చి తమ సమస్యలు పరిష్కరించుకుంటారు. ఎన్నో జంటలకు ఎంపీ వీరేంద్ర హెగ్డే ఇచ్చే తాళిబొట్టుతో పెళ్లిళ్లు జరుగుతుంటాయి. ఇక్కడ ధర్మం నాలుగు పాదాలా నడుస్తుందనడానికి ఎన్నెన్నో ఉదాహరణలు. అలాంటి ధర్మస్థల లో వందలాది హత్యలు జరిగాయని తెలియడంతో ప్రపంచమంతా షాకైంది. కంప్లయింట్ చేసిన తల్లిని బెదిరించి పంపిన పోలీసులు. ఇంతకీ ఇతడు చెప్పేదేంటని చూస్తే తన చేజేతులా.. ఎన్నో శవాలకు ఖననం, దహనం నిర్వహించానని అంటాడాయన. అంతే కాదు తనకు ఇష్టం లేకపోయినా ఎందరో మహిళలు, యువతులు, మైనర్లు మృతదేహాలను ఖననం చేశానని చెప్పుకొచ్చారు. 2010లో తానిలాగే ఒక స్కూల్ డ్రెస్ వేసుకున్న మైనర్ బాలిక మృతదేహాన్ని ఖననం చేశానని అంటాడీ మాజీ పారిశుధ్య కార్మికుడు. అంతే కాదు 2003లో అనన్య భట్ అనే ఒక ఎంబీబీఎస్ స్టూడెంట్ తన స్నేహితులతో కలసి ధర్మస్తలకు వచ్చి.. ఆపై కనిపించకుండా పోయింది. ఆ సమయంలో మృతురాలి తల్లి ఫిర్యాదు చేయగా పోలీసులు ఆమెను బెదిరించి పంపారని అంటారు. ఇక 2012లో సౌజన్య అనే మరో యువతి హత్యాచారం కేసు పై కూడా కొంత కాలంగా వివాదం చెలరేగుతోంది. తనకు ప్రాణ హాని ఉందంటోన్న మాజీ పారిశుధ్య కార్మికుడు. ఇంతకీ ఈ సఫాయి కార్మికుడు ఇక్కడి నుంచి ఎందుకెళ్లాడు? ఆ వివరాలేంటని చూస్తే.. 2014లో తన కుటుంబానికి చెందిన మైనర్ బాలికను సైతం ఇలాగే లైంగికంగా వేధించారు. దీంతో తనకు విరక్తి వచ్చి ఇక్కడి నుంచి వెళ్లిపోయానని అంటాడాయన. తనలోని పాపభీతి ఇన్నాళ్లకు నిజం బయటకొచ్చేలా చేసిందని.. తాను గత కొంత కాలంగా అపరాధభావంతో కుమిలిపోతున్నట్టు చెప్పుకొచ్చారీ మాజీ పారిశుధ్య కార్మికుడు. తానీ పని చేస్తున్నప్పటి నుంచి తప్పుగానే భావించాననీ.. అయితే బలవంతానా తన చేత ఈ దుర్మార్గపు పని చేయించారనీ.. లేదంటే చంపేస్తామంటూ బెదిరించేవారని చెబుతాడీ మాజీ సఫాయి కార్మికుడు. తనకు ప్రాణహాని ఉందని కూడా చెబుతాడితను.. ఇక్కడి వంశపారంపర్య పాలనా పరంపర అలాంటిది. అందుకే ఈ ఆలయ ధర్మకర్త వీరేంద్ర హెగ్డేకి రాజ్యసభ్యత్వం ఇచ్చి గౌరవించింది కేంద్ర ప్రభుత్వం. ఆయన ఇది వరకే పద్మ పురస్కారాలతో పాటు ఇంకా ఎన్నో విశేష పురస్కారాలు అందుకున్నారు. ధర్మస్తల అంటే ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో అంతటి అశేష సామాజిక ప్రాధాన్యత ఉంది. కార్యమేదైనా హెగ్గే అనుమతి తీస్కునే స్థానికులు. వీరేంద్ర హెగ్డే వీరికొక ధర్మాధికారి మాత్రమే కాదు. అంతకన్నా మించి. ఆయనకు పరోపకారి అన్నదొక బిరుదు. ఈ ప్రాంత కీర్తి ప్రతిష్టల పతాక.. హెగ్డే కుటుంబం. ఈ ఆలయ చరిత్రతో ఈ జైన కుటుంబ చరిత్ర అంతగా మమేమకమై కనిపిస్తుంది. వీరేంద్ర హెగ్డే కుటుంబం తరతరాలుగా ఇక్కడి స్థానికుల నుంచి నీరాజనాలు అందుకుంటోంది. ఈ ప్రాంత వాసుల ఇంట్లో ఏ శుభకార్యం జరగాలన్నా ఆ మంజునాథుడే తమకు ఆనతిచ్చినట్టుగా హెగ్డే దగ్గరకు వచ్చి అనుమతి తీసుకుని వెళ్తారు. అంతగా ఇక్కడి ఆచార వ్యవహారాలు నడుస్తాయి. వారికేదైనా వివాదం వచ్చినా తీర్చుకోడానికి ఇక్కడికే వస్తుంటారు. గతంలో గ్రామ పెద్దలు, ఊరి పెద్దల పంచాయితీలు- తీర్పులు ఎలా సాగేవో.. ఇప్పటికీ ఇక్కడ అలాగే కొనసాగుతుంటాయి. ధర్మస్థల ఉదంతానికి సంబంధించి 8,842 పోస్టులు. వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో ధర్మస్తల ఉదంతానికి సంబంధించిన 8, 842 లింకులను తొలగించాలని కోర్టు ఆదేశించింది. గతంలో తమ దగ్గర పని చేసినపారిశుధ్య కార్మికుడు చేసిన ఆరోపణలకు సంబంధించిన ఫుటేజీ పూర్తిగా తొలగించాలని, వీటిని డీ- ఇండెక్స్ చేయాలని కోరారు హర్షేంద్ర. అంతే కాదు.. తన పిటిషన్లో ఆయన ఎక్స్, ఫేస్ బుక్, థ్రెడ్ వంటి ప్లాట్ ఫామ్స్ పై పోస్టుల గురించి కూడా ప్రస్తావించారు. ఈ వివాదంపై పలు యూట్యూబ్ చానెళ్లు, సోషల్, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాలో ప్రచురించడం, ప్రసారం చేయడం, ఫార్వర్డ్ చేయడం అప్ లోడ్ చేయడాన్ని నిషేధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ధర్మస్థల మిస్టరీ మరణాల వివాదం అయితే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా వైరల్. కారణమేంటంటే ధర్మస్తల ధర్మాధికారి వీరేంద్ర హెగ్డే ఒక రాజ్యసభ ఎంపీ. ఇంతటి ప్రశాంత వాతావరణంలోని ఈ ఆధ్యాత్మిక కేంద్రంలో ఇలాంటి మారణకాండ జరగటమేంటి? ఇంతకాలం ఇదెలా గుట్టుగా ఉంది? ఎవరికీ అనుమానం రాలేదు ఎందుకని? నదిలోనూ కొన్ని మృతదేహాలు పడేశానని ఆ పారిశుధ్య కార్మికుడు చెబుతుంటే.. మరి అప్పుడే ఆ మృతదేహాలు ఎక్కడో ఒక చోట తేలి.. కనిపించేవి కదా? ఒకటి రెండు తప్ప .. మరే కేసు కూడా ఇప్పటి వరకూ ఎందుకు వెలుగులోకి రాలేదన్నది షాకింగా ఉంది. ఇటు ప్రభుత్వమే కాదు అటు, హెగ్డే కుటుంబం కూడా దీన్నించి ఎలా బయట పడాలో అర్థంకాక సతమతమవుతోంది. మరి చూడాలి.. ఈ కేసు ఏ మలుపు తీసుకుంటుందో తేలాల్సి ఉంది.

# ఆసమానాలు అటవీ రేంజర్ల త్యాగాలు



ప్రకృతిని పరిరక్షించేవారు ఆయుధాలతో కాదు... అడవిలో అడుగులు వేసే నిరాహంకార పాదాలతో, వన్య జీవులను కాపాడే మానవతా హృదయాలతో. అలాంటి అటవీ సంరక్షకులు ౦ రేంజర్లు ౦ వారి సేవలకు స్మరణార్థంగా ప్రతి సంవత్సరం జూలై 31న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ రేంజర్ దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవం వన రక్షకుల త్యాగాలకు, వారు ఎదుర్కొంటున్న సవాళ్లకు గుర్తింపుగా, భద్రతా హక్కులపై చర్చకు వేదికగా నిలుస్తోంది. 1992లో ఏర్పడిన ఇంటర్నేషనల్ రేంజర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 2007 నుంచి ఈ దినోత్సవం నిర్వహించ బడుతోంది. ఇదే తేదీన 1992లో విధిలో ప్రాణాలు కోల్పోయిన యుగాండా రేంజర్‌కు స్మారకంగా జూలై 31ను ఎంచుకున్నారు. అప్పటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా 100కి పైగా దేశాల్లో ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. రేంజర్ పదవిని మామూలుగా అటవీ భద్రతా ఉద్యోగిగా భావించినా... వాస్తవానికి వీరు పర్యావరణ పరిరక్షణకు, జీవవైవిధ్య సంరక్షణకు ముందు వరుసలో నిలిచే యోధులు. వారివల్లే మన అడవులు, వన్య ప్రాణులు, ప్రకృతి వనరులు కాపాడ బడతాయి. వీరు వేటగాళ్లు, అక్రమ కలప స్మగ్లర్లు, అడవిని ఆక్రమించే వారితో రోజూ పోరాడాల్సి వస్తోంది. దట్టమైన అడవులు, కఠిన వాతావరణ పరిస్థితులు, హింసాత్మక ఘటనలు వీరి పని భాగమై పోయాయి. కానీ వీరికి సరైన మౌలిక వసతులు, రక్షణా పరికరాలు, శిక్షణలు చాలా చోట్ల లేవు. ఇలాంటి పరిస్థితుల్లోనూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్నారు. గత 15 ఏళ్లలో ప్రపంచ వ్యాప్తంగా 1,700 మందికి పైగా వన రక్షకులు విధుల్లో ప్రాణాలు కోల్పోయారు. 2023లో ఒక్క ఏడాది లోనే 137 మంది రేంజర్లు మరణించారు, వీరిలో 46 మంది హత్యలు, 22 మంది వాతావరణ ప్రమాదాలు, 19 మంది వన్యప్రాణుల దాడుల్లో ప్రాణాలు విడిచారు. ప్రస్తుతం 105కి పైగా దేశాల్లో 2 లక్షల మంది వన రక్షకులు విధుల్లో ఉన్నారు. వారి ప్రాణాలకు గౌరవంగా పనిచేస్తున్న థిన్ గ్రీన్ లైన్ ఫౌండేషన్ వంటి సంస్థలు వీరి కుటుంబాలకు సహాయ పడుతున్నాయి. భారత దేశం మొత్తం 7,13,789 చదరపు కిలోమీటర్ల అటవీ భూమిని కలిగి ఉండగా, దాదాపు 2.5 లక్షల మంది అటవీ ఉద్యోగులు ఈ విభాగంలో ఉన్నారు. వీరిలో రేంజర్లు, బీట్ గార్డులు, వన్య జీవ పరిరక్షణ అధికారులు ముఖ్యులు. గడచిన 20 ఏళ్లలో 250 మందికి పైగా భారత రేంజర్లు విధుల్లో ప్రాణాలు కోల్పోయారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జారండ్, నాగలాండ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో వన రక్షకులు మావోయిస్టు దాడులు, అక్రమ వేటగాళ్ల హింసను ఎదుర్కొన్నారు. 2019లో ఛత్తీస్ గఢ్‌లో ఓ రేంజర్ మావోయిస్టుల పేలుడు బాంబులో మరణించాడు. 2021లో మాధవరావ్ నేషనల్ పార్క్‌లో ఒక జింకను రక్షించేందుకు ప్రయత్నిస్తూ ఓ రేంజర్ మరణించాడు. 2023లో ఒడిశాలోని సింహాచలం అడవిలో అక్రమ వేట నుంచి ప్రాణులను రక్షిస్తూ ఒక మహిళా రేంజర్ ప్రాణాలు కోల్పోయింది. 2024లో తెలంగాణలోని కౌన్సర్ ఫారెస్ట్ రిజర్వులో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు వన రక్షకులపై సామూహిక దాడి జరిగింది. ఈ నేపథ్యంలో రేంజర్లకు ఎదురయ్యే ప్రధాన సవాళ్లు: ఆధునిక టెక్నాలజీ లేమి ౼ జీపీఎస్, డ్రోన్లు, నైట్ విజన్ పరికరాలు లేవు. భద్రతా దుస్తులు, ఆయుధాల లేమి. అల్ప వేతనాలు, రాత్రిపూట పని, మానసిక ఒత్తిడికి గురయ్యే పరిస్థితులు. విధుల్లో గాయపడినా మెరుగైన వైద్యం లేకపోవడం. మరణించిన తర్వాత కుటుంబాలకు సరైన న్యాయం, పరిహారం ఆలస్యంగా రావడం.ఈ నేపథ్యంలో కేంద్ర వనశాఖ, విధుల్లో మరణించిన రేంజర్లకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలన్న ప్రతిపాదన చేసింది. రాష్ట్రాల స్థాయిలో కూడా రేంజర్లకు విశ్రాంతి వసతులు, ఆరోగ్య శిబిరాలు, రక్షణా పరికరాలు, శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. వన రక్షకులను సైనికుల్లా గౌరవించాలి. వన యోధుడు పురస్కారం వంటి అవార్డులు ఇవ్వాలి.అటవీ సంరక్షణలో సమాజం భాగస్వామ్యంగా మారాలి. పాఠశాల స్థాయిలో నుంచే వన్యజీవ సంరక్షణపై అవగాహన కల్పించాలి. పర్యాటకులు అటవీ నియమాలను గౌరవించాలి. పౌర సమాజం రేంజర్లకు మద్దతుగా నిలవాలి. ప్రపంచ రేంజర్ దినోత్సవం అంటే కేవలం స్మరణ మాత్రమే కాదు... అది ఒక బాధ్యత. మనకు ఊపిరినిచ్చే అడవులను కాపాడే వారి పోరాటాన్ని గౌరవించాల్సిన బాధ్యత. వారు మాట్లాడే వారు కాదు, ప్రకృతికి స్వరమిచ్చే వారు. అటువంటి వనరక్షకులకు మన హృదయ పూర్వక వందనం.

# అలనాటి మేటి గాయకుడు రఫీ



హిందీ సినిమా రంగం 1950 నుండి 1970 కాలం మహమ్మద్ రఫీ యుగం అంటే అతిశయోక్తి గాదు. ఆయన ఉత్తర భారత ప్రముఖ నేపథ్య గాయకుడు. హిందీ సినీ చిత్ర సీమలో ఒకనాడు మకుటం లేని మహారాజుగా వెలిగాడు. కేవలం రఫీ పాటలతో వందల కొద్దీ చిత్రాలు విజయం పొందాయనేది నూటికి నూరుపాళ్లు నిజం. తన గాన మాధుర్యంతో ప్రేక్షకులను అలరించిన మహ్మద్ రఫీ 24 డిసెంబర్ 1924 పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించాడు. బాల్యంలో తమ గ్రామానికి వచ్చే ఫకీర్ల గానాన్ని రఫీ అనుకరించే వాడు. అలా చిన్నప్పుడే సంగీతంతో మక్కువ ఏర్పడింది. ఆ క్రమంలోనే ఉస్తాద్ బడే గులామ్ అలీ ఖాన్ వద్ద రఫీ సంగీత శిక్షణలో రాటు దేలాడు. అలా సినిమాల్లో పాటలు పాడడానికి 1944లో బొంబాయి వెళ్లాడు. 'గావ్ కీ గోరి' అనే హిందీ చిత్రంలో జి.ఎం.దురానీ తో కలిసి రఫీకి మొదటిసారి పాడే అవకాశం వచ్చింది. రఫీ పాడిన తొలి హిందీ గీతమిది. ఆ తర్వాత 1948లో గాంధీజీ హత్య జరిగినపుడు రఫీ 'సునో సునో ఏ దునియావాలో బాపూజీకి అమర్ కహానీ' పాటతో పాపులర్ అయ్యాడు. ఈ పాటకు భారత ప్రధాని నెహ్రూ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్నాడు. హిందీ సినిమా గాన జగత్తులో 1950 నుండి 1970 కాలం నిజంగా మహమ్మద్ రఫీ యుగం. రఫీ హిందీ, ఉర్దూ, మరాఠీ, తెలుగు భాషలలో పాటలు పాడాడు. 17 భాషలలో తన గానంతో అందరినీ అబ్బుర పరచాడు. రఫీ, లతా మంగేష్కర్ ల గాయక జోడీ, హిందీ నేపథ్య గాన చరిత్రలో కొత్త ఒరవడిని, రికార్డును సృష్టించింది. మహ్మద్ రఫీని వరించిన అవార్డులకు లెక్కేలేదు. కేంద్ర ప్రభుత్వంచే పద్మశ్రీ పురస్కారం, జాతీయ స్థాయిలో ఉత్తమ గాయకుడిగా అవార్డుతో పాటు పలు ఫిల్మ్ ఫేర్ అవార్డులు ఆయన్ని వరించాయి. హిందీతో పాటు 17 భారతీయ భాషల్లో 20వేలకు పైగా పాటలు పాడాడు. తొలితరం భారతీయ సినీ సంగీత సాగర ప్రయాణానికి దిక్సూచి లాంటి వాడు రఫీ. పృథ్వీరాజ్ కపూర్, రాజ్ కపూర్, రిషీ కపూర్ వంటి మూడు తరాల బాలీవుడ్ నటులకు స్వరాలు అందించిన ఘనత రఫీ సొంతం. తెలుగు విషయానికొస్తే...తండ్రి ఎన్టీఆర్, కొడుకు బాలకృష్ణకు ప్లేబ్యాక్ అందించారు రఫీ. నౌషాద్ కోసం రఫీ మొత్తం 149 పాటలు, బర్మన్‌తో కలిసి 37 చిత్రాలలో పని చేశాడు, శంకర్ – జైకిషన్ కోసం రఫీ మొత్తం 341 సంఖ్యలను (216 సోలో) పాడారు. కల్యాంజీ ఆనంద్జీ రఫీ స్వరంలో సుమారు 170 పాటలు కంపోజ్ చేశారు. రవితో , మదన్ మోహన్‌తో , ఓ.పీ.నయ్యర్‌తో, లక్ష్మీకాంత్ – ప్యారేలాల్‌తో, రోషన్, జైదేవ్, ఖయ్యామ్, రాజేష్ రోషన్, రవీంద్ర జైన్, బాపి లాహిరి, సపన్ జగ్మోహన్ వంటి సంగీత దర్శకులందరికీ తరచూ పాడారు. ఉషా ఖన్నా , సోనిక్ ఒమి , చిత్రగుప్తా , ఎస్ఎన్ త్రిపాఠి , ఎన్. దత్తా మరియు ఆర్.డి బర్మన్ లాంటి సంగీత దర్శకులతో పని చేశాడు. అనేక ప్రైవేట్ ఆల్బమ్‌లను వివిధ శైలులు మరియు భాషలలో రికార్డ్ చేశాడు. గిన్నిస్ రికార్డు ప్రకారం భారతీయ భాషలలో 28,000 పాటలను రికార్డ్ చేసినట్లు పేర్కొన్నారు. రఫీ రెండు సినిమాల్లో నటించాడు. లైలా మజ్ను (1945) చిత్రంలో "తేరా జల్వా జిస్ నే దేఖా" మరియు జుగ్ను (1947) చిత్రంలో "వో అప్ని యాద్ దిలాన్ కో" పాటల కోసం తెరపై కనిపించాడు.1948 – స్వతంత్ర భారత మొదటి సాంవత్సరిక ఉత్సవాలలో రజత పతాకాన్ని జవహర్ లాల్ నెహ్రూ చేతుల ద్వారా ప్రదానం చేయ బడింది. 1967 – భారత ప్రభుత్వంచే పద్మశ్రీ బిరుదు ప్రదానం చేయ బడింది. 2001 – హీరో హొండా, స్టార్ డస్ట్ మేగజైన్ లద్వారా "బెస్ట్ సింగర్ ఆఫ్ ద మిలీనియం గౌరవ ప్రదానం. 2013 – సి ఎన్ ఎన్.. ఐ బి ఎన్ పోల్ లో గ్రేటెస్ట్ వాయిస్ ఇన్ హిందీ సినిమాగా ఎన్నికయ్యాడు. "చౌధవీం కా చాంద్ హెూ" , "తేరి ప్యారీ ప్యారీ సూరత్ కో", "చాహూంగా మై తుఝే సాంఝ్ సవేరే", "బహారో ఫూల్ బర్సావో", "మై గావూ తుమ్ సోజావో", "ఖిలోనా జాన్ కర్", "క్యా హువా తేరా వాదా", ఇలా ఒక్కటేమిటి, రఫీ పాడిన ఎన్నో పాటలు చిరస్థాయిగా నిలిచిపోయే జ్ఞాపకాలుగా మిగిలి పోయాయి. తెలుగులో ఆయన పాడిన ప్రతి పాట ఆణిముత్యమే. 'భలే తమ్ముడు' చిత్రంలోని "ఎంతవారు కానీ వేదాంతులైనా కానీ", ఎన్టీఆర్ 'ఆరాధన'లో "నా మది నిన్ను పిలిచింది గానమై".. 'అక్బర్ సలీం అనార్కలి'లో ఆయన పాడిన "సిపాయి" పాట నేటికీ తెలుగు ప్రేక్షకుల్లో మనసుల్లో అలాగే నిలిచి వుంది. 1980 జూలై 31న శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. ఆయన ఈ లోకాన్ని వదిలి వెళ్లి దాదాపు 40 ఏళ్లు దాటినా ఆయన స్వరం ప్రతిగుండెలో ప్రతిధ్వనిస్తూనే ఉంది. అందుకే భారతీయ సినీ సంగీత ప్రపంచంలో రఫీ అమర గాయకుడిగా నిలిచి పోయాడు.

## భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు

తెలుగు సాహిత్య, పత్రికా రంగంలో నిండుగా రసదాయకంగా దశాబ్దాల పాటు విస్తరించిన పేరు నండూరి పార్థసారథి. వ్యంగ్యం, హాస్యం, విమర్శ, సంగీతం, చలనచిత్రం వంటి అనేక కళా విభాగాలపై లోతైన చింతనతో రచన చేసి పాఠకులకు కొత్త పోకడలను చూపించిన అరుదైన రచయిత. 1939, జూలై 31న కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, ఆరుగొలను గ్రామంలో జన్మించిన ఆయన, 2024 జూన్ 14న హైదరాబాదులో పరమపదించగా, తన రచనల ద్వారా చిరంజీవిగా నిలిచిపోయారు. విజయవాడలో ఇంటర్మీడియట్ చదివిన ఆయన, హైదరాబాద్‌లో బి.ఏ. పూర్తిచేసి, తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. పూర్తి చేశారు. విద్యార్థత మాత్రమే కాదు, అభిరుచి, పాండిత్యం కలగలిసిన భావదృష్టితో 1959లో "ఆంధ్రప్రభ" పత్రికలో పాత్రికేయుడిగా ప్రస్థానం మొదలుపెట్టారు. తరువాత ఏకకాలంలో శార్వరి, విద్వాన్ విశ్వం, గోల్లపూడి మారుతీరావుల వంటి సాహిత్య వేత్తలతో కలిసి పనిచేశారు. ఆయన రచనా నైపుణ్యం, సామాజిక పరిపక్వత, వ్యవస్థలపై వాడిగా బాణాలు ఎక్కు పెట్ట గలిగిన ధైర్యం ఆయనను పత్రికా రంగంలో విశిష్టంగా నిలబెట్టాయి. పార్థసారథి రచనలు మొదటిగా 1957లో ప్రచురితమవ్వగా, తరువాత 'రాంబాబు డైరీ' (మూడు భాగాలు), 'పిబరే హ్యూమరసం', 'అయోమయ రాజ్యం', 'సాహిత్య హింసావలో కనం', 'ఖారానాఖ్యానము', 'జేజి మావయ్య పాటలు' వంటి హాస్య రచనలతో తెలుగు పాఠకులను నవ్విస్తూ ఆలోచింపజేసే శైలిని ఏర్పరచుకున్నారు. ఆయన రచనలు కేవలం వినోదం కోసం గాక, సంఘాన్ని ప్రశ్నించే, అలసిన మానవ సమాజాన్ని చైతన్యపరచే రీతిలో సాగతీత చేశాయి. ఆయన వ్యాసాలు, సమీక్షలు, సంగీతంపై రచనలు హిందుస్తానీ సంగీతం పై నిశిత అవగాహనను చాటాయి. "స్వరార్ణవం", "సంగీత కళా చరిత్ర", "శ్రీకృష్ణ కథామృతం" వంటి రచనలు సంగీతారాధకులను ఆకట్టుకున్నాయి. నాటక, శిల్ప, చిత్రకళలపై కూడా వ్యాసాలు రాశారు. 2000 అక్టోబరులో దీపావళి సందర్భంగా ఆయన ప్రారంభించిన 'రసమయి' మాసపత్రిక (95 సంచికలు) ఒక సాంస్కృతిక వేదికగా నిలిచి, నాటకీయ సమీక్షలు, కళా విశ్లేషణలు, సంప్రదాయ-నవీన విలయ రూపంగా పాఠకులకు వినూత్న అనుభ వాన్ని అందించింది. సంపూర్ణంగా స్వంత ఖర్చుతో, సాహిత్యాన్ని సేవా ధర్మంగా భావించిన తపస్విగా ఆయన దీనిని నిర్వహించారు.తెలుగు విశ్వవిద్యాలయం 1992లో హాస్య రచనకు, 2002లో పాత్రికేయ సేవలకు ఆయనకు పురస్కారాలు అందించింది.

# రైతులు వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు అందిపుచ్చుకోవాలి





ఆధునిక యంత్రాలతో వ్యవసాయం లాభసాటి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోంది ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ లో గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామ కిసాన్ డ్రోన్ సిహెచ్ సి రైతు గ్రూపుకు డ్రోన్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏపీలో వ్యవసాయ పెట్టుబడులను తగ్గించడానికి సకాలంలో పురుగు మందులు మరియు సూక్ష్మ ఎరువులను పంటలకు అందించడానికి వ్యవసాయ డ్రోన్ పరికరాలను వినియోగించేలా సబ్సిడీపై వాటిని ప్రభుత్వం సరఫరా చేస్తుందనివాటితో అన్నదాతలు ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని, సేద్యం లాభసాటిగా మారుతుందని ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందిస్తుందని అందులో భాగంగా ఈరోజు మల్లేపల్లి గ్రామానికి చెందినశ్రీరామ కిసాన్ సిహెచ్ సి రైతు గ్రూపు అందించామని అన్నదాతలనుప్రోత్సహించడానికి రాష్ట్రానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపును లబ్ధిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ఈ డ్రోన్లు అందిస్తున్నామని రూ.8 లక్షల రాయితీతో : ఒక్కో యూనిట్ ధర రూ.9.80 లక్షలు. ఇందులో రైతుల వాటా రూ.1.80 లక్షలు. మిగిలిన రూ.8 లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా చర్యలు తీసుకుంది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి శ్రీనివాస్, మండల అధికారి రెడ్ల శ్రీరామ్ మాట్లాడుతూ గండేపల్లి మండలంలో ఇప్పటికే రెండు డ్రోన్లు అందించామని ఇంకా 3 అందుబాటులోకి వస్తున్నాయని ఆసక్తి గల రైతులు మమ్మల్ని సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ లక్ష్మణరావు, పో తుల మోహనరావు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కాటేపల్లి భద్రరావు, కొల్లు త్రిమూర్తులు, మురళి రాజు, బద్ది సురేష్, శ్రీరామ కిసాన్ లోన్ సిహెచ్ గ్రూప్ కన్వీనర్ డి పార్వతి, కో కన్వీనర్ వి సుహాసిని, గ్రూప్ సభ్యులు డి రత్న భద్రం, కే భద్ర రావు, డి భద్రరావు, డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో సచివాలయం 3 ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 30: స్థానిక పద్మనాభ నగర్ లో జగ్గంపేట సచివాలయం 48.6 లక్షలతో నిర్మాణం చేసిన సచివాలయాన్ని బుధవారం ఉదయం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులు మీదుగా ప్రారంభించారు.ముందుగా నూతన సచివాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే నెహ్రూకు నాయకులు అధికారు లు ఘనస్వాగతం పలికారు. అనంతరం సచివాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేటలో సచివాలయం మూడు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్యోగులను సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం పలు గదులను ఎస్ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్తకొండ బాబు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, సత్తి సదాశివరెడ్డి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, వేములకొండ జోగారావు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, సర్పంచ్ బచ్చల నాగరత్నం, కాంట్రాక్టర్ పాఠం శెట్టి లక్ష్మణ్ మూర్తి,(బుజ్జి) పంచాయతీరాజ్ డిఇ ఉమా శంకర్, జేఈ నారాయణమూర్తి, ఎండిఓ చంద్రశేఖర్, ఈవోపీఆర్డి భాస్కర్ రావు పంచాయతీ సెక్రటరీ శివ సిడిపిఓ పూర్ణిమ నండ్ల చిరంజీవి రాయి సాయి నేదురి గణేష్, కింగం రామకృష్ణ, మారిశెట్టి గంగ రీసు రమణ సాంబత్తులు చంద్రశేఖర్, కుప్ప తాతారావు పలివెల ఏసు రాజు ముక్క పాలు బాబు, అధికారులు కుటమి నాయకులు పాల్గొన్నారు.

# పనికి వచ్చిన ప్రతీ కుటుంబం 100 రోజులు పని పూర్తి చేసుకొని 30000 రూపాయలు వరకు లబ్ది పొందాలి

-డ్వామా పథక సంచాలకులు-సి.వి. శ్రీనివాస ప్రసాద్.

**జూలై 30 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని వి.యస్ పురం పంచాయతీ లో జరుగుతున్న పర్క్యులేషన్ పాండ్ పనులను పథక సంచాలకులు పరిశీలించి, ఉపాధి హామీ శ్రామికులతో మాట్లాడుతూ 10 మంది శ్రామికులు ఒక గ్రూప్ గా ఏర్పడి 3గురు శ్రామికులు గడ్డపార పని,3గురు శ్రామికులు పార తో బుట్ట గిన్నెలు కు మట్టి పోస్తూ, 4గురు శ్రామికులు బుట్ట గిన్నెలులో మట్టి ని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 300 రూపాయలు రోజువారీ వేతనం పొందుతూ, వారానికి 1800 రూపాయలు, 100 రోజులు కి 30000 వేల రూపాయలు ఒక ఆర్థిక సంవత్సరం లో వేతనం లూ పొంది కుటుంబం ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలని పథక సంచాలకులు సి.వి.శ్రీనివాస ప్రసాద్ తెలియజేసారు.

**రైతుల పొలాల్లో ఫారం పాండ్ లూ త్రవ్వు కోవాలి**

అదేవిధంగా రైతులు బోర్ల్లూ, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం ఫాండ్ లూ తవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పథక సంచాలకులు సి.వి.శ్రీనివాస ప్రసాద్ పిలుపునిచ్చారు.

**రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు**

నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ



తైవాన్ జామ,సపోటా కొబ్బరి,సీతాఫలం,దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు,మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం లూ కలిపించడం జరుగుతుంది, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవలసినదిగా పథక సంచాలకులు సి.వి.శ్రీనివాస ప్రసాద్ పిలుపునిచ్చారు.

**సర్వే లో బంగారు కుటుంబాలను**




**పారదర్శకతతో గుర్తించాలి.**

అనంతరం బుచ్చినాయుడు కండ్రిగ మండల కేంద్రంలో అందరూ మండల స్థాయి అధికారులతో, పంచాయతీ కార్యాదర్శులతో ద్వారా బంగారు కుటుంబాలను, మార్గదర్శులను పారదర్శకతతో గుర్తించి నమోదు చేయాలని సత్యవేడు నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ మరియు డ్వామా పథక సంచాలకులు సి.వి శ్రీనివాస్ ప్రసాద్ ఆదేశించడమైనది, ఈ కార్యక్రమం లో ఎం.పీ.డీ.ఓ యం. వెంకటరత్నమ్మ, అధనపు కార్యక్రమాధికారి డి. చంద్రశేఖర్ రాజు ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీ భానుశేఖర్,టెక్నికల్ అసిస్టెంట్ లూ రవీంద్రుడు, మధుసుధన్ మేట్ రాజేష్ ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్ నిర్మించిన పెద్దాపురం లలిత ఎంటర్ప్రైజెస్

ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక గోకవరం రోడ్డులోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పెద్దాపురం లలిత ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆర్థిక సహాయంతో నిర్మించిన ఆర్వో ప్లాంట్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లలిత ఎంటర్ప్రైజెస్ అధినేతలు మట్టే సత్య ప్రసాద్, మట్టె శ్రీనివాస్, లలిత ఎంటర్ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మట్టి ఆదిశంకర్ హాజరై వాటర్ ప్లాంట్ విద్యార్థినిలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మట్టే శ్రీనివాస్, ఆదిశంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గురుకుల పాఠశాలకు ఆర్వో ప్లాంట్ అడగడం జరిగిందని వెంటనే ఏర్పాటు చేశామని ఇంతమంది పిల్లలు ఇంత ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకుంటున్న మీకు ఉన్నత చదువులకు మీకు అన్ని విధాల సహకరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసే మట్టే సోదరులు అడిగిన వెంటనే ఈ గురుకుల పాఠశాలకు మంచినీటి సౌకర్యం కల్పించడ మే కాకుండా బాలికల ఉన్నత చదువులు చదువుకోవడానికి సహకరిస్తామని తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని వీరు జగ్గంపేటలో డిగ్రీ కళాశాలకు ఆర్వో ప్లాంట్ ఇవ్వడం, కృష్ణవరం గ్రామంలో ఈరోజు మరో ప్లాంట్ ప్రజలకు అందించడం జరుగుతుందని, అన్నవరంలో కళ్యాణమండపం ప్రసాదం తయారు చేసే భవనం నిర్మించారని వీరు చేస్తున్న సేవలకు గుర్తించిన ప్రభుత్వం అన్నవరం శాశ్విత బోర్డ్ నెంబర్ గా అవకాశం కూడా కల్పించడానికి సిద్ధమవుతుందని



అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి, వైస్ ప్రిన్సిపాల్ విజయ క్లారిస్ కుమారి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, తిరుమలరాజు మురళి రాజు, బద్ది సురేష్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి**



జగంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో నీలం నాగభూషణం(లేటు) గారి అమ్మాయి నీలం చక్రవేణి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలియచేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో తోట సుబ్బారావు నాయుడు, నీలం శ్రీను, కాయల మణికంఠ, శివ, పద్మరాజు, తదితరులు పాల్గొన్నారు

## రూ.75 లక్షల రూపాయల నిధులతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన

మంత్రి మండిపల్లి, రాంప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి, జూలై 30 (ప్రజా జ్యోతి)** సుపరిపాలనలో తొలి అడుగుకార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి మండలం నందు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లో (4.1)తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రెడ్డివారిపల్లి నుండి నందివాండ్లపల్లి వరకు రూ.75 లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రానున్న నాలుగు సంవత్సరాలలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి చూపిస్తామన్నారుఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి మదనమోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎస్ ఎండి, సేఫినాయక్, ఆంజనేయులు, డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్ రిజ్వాన్ ముక్తార్ అహ్మద్ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చింతకుంటవండ్లపల్లిలో రచ్చబండ కార్యక్రమం విజయవంతం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**లక్కిరెడ్డిపల్లి జూలై 30 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలం, చింతకుంటవాండ్లపల్లి లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు మరియు మహిళల ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రానున్న నాలుగు సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం అన్ని విధాల సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి ఫలాలు పేదలకు అందిస్తుందని తెలిపారు. మండలంలోని టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు... కార్యక్రమంలో మండల ఇంచార్జ్ యనమల మదన్ మోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్, కావలి ఆంజనేయులు డీలర్ అన్వర్ సయ్యద్, మసూద్, రిజ్వాన్, ముక్తాకర్, అహ్మద్ యనమల విశ్వనాథ్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.కాకినాడ జిల్లా జగ్గంపేట

**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి**



జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన మాజీ జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు పైడిపాల సత్యనారాయణగారి సతీమణి నిన్న స్వర్గస్తులైనారు అని తెలిసి ఈరోజు వారి స్వగృహం లో సత్యనారాయణ గారిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. అయన వెంట జనసేన నాయకులు చింత సురేష్, మరిసే రామక్రిష్ణ,మాదారపు వీరబాబు కురుమళ్ల నాగేశ్వరావు,కాయల మణికంఠ, గంధం శ్రీను,టీడీపీ నాయకులు పైడిపాల సూరిబాబు సర్వసిద్ధి లక్ష్మణరావు,ముత్త రాజబాబు,సియ్యదుల పెద్దకాపు,బొమ్మిడి చక్రరావు ఇతరులు పాల్గొన్నారు

## జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీని ప్రకటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా జగ్గంపేట జులై 30: స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీని ప్రకటించారు. ఈ అభివృద్ధి కమిటీకి చైర్మన్ గా జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, సభ్యులుగా ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్ర రావు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, కోర్పు సాయి తేజ, జంపన సీతారామచంద్ర వర్మ, చదరం గోవిందరాజులు (చంటిబాబు) కంచుమర్తి రాఘవ, హాలో నిన్ ప్రశాంత్ కుమార్ (కన్నబాబు), జనపరెడ్డి సుబ్బారావు (కొత్తపల్లి బాబు) బత్తుల సత్తిబాబు తదితరులు నియమించినట్టు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల ను అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో జరుగుతాయని జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాల నుంచి ఈ కమిటీలో సభ్యులను వేయడం జరిగిందని అన్నారు.

## స్వర్గీయ శెట్టి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు బుధవారం కిర్లంపూడి మండలంలోని వేలంక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన డి2 నాని పెద్ద బావ శెట్టి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు.వారి కుమారులు ఉమేష్,రాజేష్‌కు మనోధైర్యాన్ని అందిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట నాయకులు దోమాల గంగాధర్,నీలగిరి చిట్టిబాబు,బేతాళ భాస్కరరావు,గండే కాసులు, దోమాల సుబ్బారావు, అడబాల శీను,శెట్టి నాగేశ్వరరావుతో పాటు కుటుంబ సభ్యులు,స్థానికులు ఉన్నారు

# యువతకు నైపుణ్య శిక్షణ తిరుపతి జిల్లాలో ఇండస్ట్రీ 4.0 అమలుపై స్పష్టత

## పార్లమెంటులో తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రశ్నకు కేంద్రం సమాధానం

**జూలై 30 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఆధునిక సాంకేతిక రంగాల్లో యువతకు నైపుణ్య శిక్షణ కోసం కేంద్ర బడ్జెట్లో ప్రవేశ పెట్టిన ఇండస్ట్రీ 4.0 అమలు కోసం తీసుకుంటున్న చర్యలపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి బుధవారం లోక్‌సభలో వివరాలు కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా తిరుపతి జిల్లాలో ఇండస్ట్రీ 4.0 ఆధారిత శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయా, ఐజర్, ఎస్వీ యూనివర్సిటీ, లేదా ఇతర నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు ఈ రంగాల్లో శిక్షణ అందించేందుకు ఎంపికయ్యాయా, తిరుపతి వంటి జిల్లాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ పరిశ్రమకు మద్దతు, ప్రోత్సాహకాలు ఇచ్చారా, ఇండస్ట్రీ 4.0, డిజిటల్ తయారీ వంటి జాతీయ కార్యక్రమాల ద్వారా తిరుపతి యువతకు ప్రత్యక్ష లాభాలు వచ్చేలా కేంద్రం ఎటువంటి ప్రణాళికలు రూపొందించిందో వివరాలు కావాలని కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖా సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ ప్రోగ్రామ్ కింద 2.79 లక్షలకు పైగా అభ్యర్థులను చేర్చుకుందని, ఈ కార్యక్రమం నాస్కామ్ తో సహకారంతో నడుస్తోందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, రోబోటిక్స్, త్రీడి ప్రింటింగ్, సైబర్ సెక్యూరిటీ మొదలైన అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో అభ్యర్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం దీని లక్ష్యం పేర్కొన్నారు. ఇటీవల తిరుపతిలో ఎంపి గురుమూర్తి కృషితో ఏర్పాటు చేయబడిన నైలెట్ కేంద్రాన్ని స్థాపించిన విషయం అందరికి విదితమే, ప్రస్తుతం తిరుపతి నైలెట్ కేంద్రంలో పైన పేర్కొన్న కోర్సులే కాకుండా పైథాన్ ప్రోగ్రామింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు డ్రోన్ టెక్నాలజీ వంటి కార్యక్రమాలను అందిస్తోందని తెలియజేసారు. తిరుపతిలోని సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ కేంద్రంలో స్థానిక ఐటి పరిశ్రమ, స్టార్టప్‌లు, వాటి వ్యవస్థాపకులకు ఇంక్యుబేషన్ సేవలతోపాటు పలు సేవలను అందిస్తోందని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు




ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్లు ఏర్పాటు చేసిందని ఇందులో తిరుపతి జిల్లా సత్యవేడు మండలం, చెరివి గ్రామంలో, ఏర్పేడు మండలం, వికృతమాల గ్రామం, రేణిగుంట, ఏర్పేడు మండలాల పరిధిలోని తిరుపతి విమానాశ్రయం సమీపంలో, వైఎస్సార్ కడప జిల్లా, కొప్పర్తిలో సుమారు 62 కంపెనీలు రూ. 6,421 కోట్లతో 59,694 మందికి అదనపు ఉపాధి కల్పించే అవకాశం ఉందని తెలియజేసారు. ప్రభుత్వం 2021లో విశాఖపట్నంలో ఇండస్ట్రీ 4.0పై కల్పతరు సెంటర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ని స్థాపించింది. ఇప్పటివరకు, కల్పతరు 45 స్టార్టప్‌లకు మద్దతు ఇచ్చిందని తెలియజేసారు.

# పేదలకు కనీస అవసరాలు తీర్చడమే యొక్క ఉద్దేశం

**తాళ్లపూడి ,జూలై 30, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పరిషత్ కార్యాలయంలో మండల తాసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పి 4 గురించి మండలంలోని పలు శాఖల అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ అధి కారి అమ్మాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పేదరిక నిర్మూ లన కొరకే ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపా రు గ్రామాలలో ఉన్న బంగారు కుటుంబాలను గుర్తించి వారికి కనీస అవసరాలు తీర్చే విధం గా అధికారులు గానీ నాయ కులుగానీ , సంపన్నులు గాని ముందుకు వచ్చే విధంగా వారి కి దీనిపై అవగాహన కల్పించి పేద కుటుంబాలను ఆదుకో వాలని పిలుపు నిచ్చారు. పై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఒకసారి దత్తత తీసుకుంటే జీవితాంతం వారికి సౌకర్యాలు కల్పించా లని అపోహలు పడుతున్నా రని అటువంటి అపోహలు ఏమి పడకుండా అవగాహన కల్పించాలన్నారు ఆ కుటుం బాలకు ఆయా సమయంలో వారి




అవసరాన్ని బట్టి విద్యా వైద్యం నిరుపేద రైతులకు వ్యవసాయానికి సహాయం కూడా దీనిలో భాగమేనని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే ముప్పిడి

**తాళ్లపూడి,జూలై 30, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగులు భాగంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వ హించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు. కూటపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంద ని ముఖ్యంగా సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ బండలు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌక ర్యం కల్పిస్తు న్నామన్నారు. 6000 రూపా యలు తీసుకుం టున్న వికలాంగుల పెన్షన్ లను వారి పూర్తి అంగవైకల్యం గుర్తిం చి15000 రూపాయలు పెంచి మండలంలో ముగ్గురికి ఇవ్వడం జరుగుతుంది అని అన్నా రు. ఆగస్టు రెండో తారీకు నుండి అన్నదాత సుఖీభవ ద్వారా నేరుగా రైతుల ఖాతా లోకి నగదు జమ చేయడం జరుగు తుందని అన్నారు. ఆగస్టు 25 నుండి డిజిటల్ రేషన్ కార్డు అందజేస్తామని అన్నారు. అనంతరం స్థానిక నాయకు లతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను వివరిస్తూ లబ్ధిదారులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కరపత్రాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు మరియు వాటి ద్వారా ప్రజలకు కలిగే ప్ర యోజనాల గురించి సవివరంగా పొందు పరచామన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు. గ్రామాల లో అభివృద్ధి పనులు స్థానికుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే ప్రధాన ధ్యేయ మన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం మరి యు వారి అవసరాలను తీర్చ డం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమా లను




చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకర్ల వంశీ , కొర్లపాటి.దత్తుడు, దండమూడి శేషు,మరిచర్ల.శ్రీనివాస్ ,మల్లిపూడి బాబుజీ రావు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ జగనన్న:






### కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఇంటింటా చర్చ జరపాలి

### చంద్రబాబు మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

### పోదూరు మండలం కొమ్ముచిక్కాలలో వైసిపి మండల స్థాయి విస్తృ స్థాయి సమావేశం

**ప్రజాజ్యోతి, (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ ,పోదూరు, జులై 30:** సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ( జగనన్న) అని వైసిపి పాలకొల్లు నియోజకవర్గం కన్వీనర్ గుడాల గోపాలరావు (గోపి) అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో వైసిపి జడ్పిటిసి సభ్యుడు గుంటూరు పెద్దిరాజు ఆధ్వర్యంలో పోడూరు మండల కన్వీనర్ కొత్రపాటి వీరాస్వామి అధ్యక్షతన 'బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ జడ్పిటిసి సభ్యులు గుంటూరు పెద్దిరాజు, పార్టీ సీనియర్ నాయకులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, డిటిడిసి బాబు, దత్తాత్రేయ వర్మ, ఎంపీపీ సుమంగళి తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో దుకారన్నారు. మోసాలే సంక్షేమంగా అరాచకమే అభివృద్ధిగా రాష్ట్రంలో కూటమి పాలన సాగుతుంది అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పక్కనపెట్టి రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు అన్నారు. కూటమి మోసాలను ప్రజలు గుర్తిస్తున్నారని తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. పార్టీ నాయకులంతా ఐకమత్యంతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజలను చైతన్యవంతులుగా చేయాల్సిన అవసరం నెలకొంది అన్నారు. కార్యక్రమంలో పెదపాటి పెద్దిరాజు, దేవ రాజు,వడ్లపాటి ఆనందరాజు, వడ్లపాటి సురేష్, బాలాజీ వర్మ, ఇళ్ల నాగరాజు, బాబి, కొల్లు వెంకట్రావు, పోతుమూడి రామచంద్రరావు తదితరులు సమావేశంలో హాజరై మాట్లాడారు.

# రూ.6 లక్షల రూపాయలతో శాశ్వత తాగునీటి బోర్ ను ప్రారంభించిన

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి , జూలై 30(ప్రజా జ్యోతి** లక్కిరెడ్డిపల్లి మండలం, చింతకుంటవాండ్లపల్లి లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రూ. 6 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామస్తులకు శాశ్వత తాగునీటి స్కీం బోర్ ను ప్రారంభోత్సవం చేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ యనమల మదన్ మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్ యనమల విశ్వనాథ్ , నాగరాజా బాబు రిజ్వాన్ రెడ్డన్న గారి నాని కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన.. జనసేన పార్టీ నాయకులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 30** ఆంధ్రప్రదేశ్ పర్యాటక మరియు సాంస్కృతిక మరియు సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ని పోలవరం మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యప్ప జనసేన నాయకులు కాకుమాళ్ళ.మణికంఠ మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందన్నారు.


# అరకు వ్యాలీలో రాష్ట్ర క్రీడా పాఠశాలను సందర్శించిన...

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 30** అరకు వ్యాలీలో అరకు టిడిపి ఇన్చార్జ్ మరియు విజయనగరం ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్ దొన్ను.దొర, ఆధ్వర్యంలో రాష్ట్ర క్రీడా పాఠశాలను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, సందర్శించి శిక్షణ పొందుతున్న విద్యార్థులు మరింత కష్టపడి ఇంత స్థాయికి వెళ్లి మన రాష్ట్ర గౌరవాన్ని నిలబెట్టాలని ఆమె తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఎంతగానో కృషి చేస్తుందని ఆమె తెలియజేశారు. అనంతరం స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరిని, సాలువతో ఏపీ ఆర్టీసీ చైర్మన్ దొన్ను.దొర, సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ నాయక్, పోతరాజు నరేష్ చౌదరి, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు ప్రజా జ్యోతి న్యూస్ :** లైన్ కు అడ్డు గా ఉన్న చెట్లు కొమ్మలు తొలగి చుట, ఇతర మరమత్తులు కారణంగా రేపు 1 వ తేదీ శుక్రవారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగీశ్వర రావు ,మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ పత్రికా ప్రకటన లో తెలిపారు. ఈ మేరకు లోలుగు సబ్ స్టేషన్ పరిధిలో గల లో లు గు హెడ్ క్వార్టర్స్ సంబంధించి శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి తమకు సహకారం అందించాలని కోరారు.

# భూ యజమానులు అందరూ రీసర్వేని సద్వినియోగం చేసుకోవాలి

తాసిల్దార్.లక్ష్మీ లావణ్య




**తాళ్లపూడి, జూలై30, ప్రజాజ్యోతి న్యూస్** ఫేజ్ 3 రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు డివిజన్, తాళ్లపూడి మండలం నందు రీ సర్వే ఫేజ్ 3 లో భాగంగా అన్నదేవరపేట తాళ్లపూడి, కుకునూరు వేగేశ్వరపురం పెద్దేవం, మలకపల్లి, గ్రామాలలో మొదటగా రెవెన్యూ రికార్డులు మరియుభూమిపైగలవ్యత్యాసాలను గుర్తించి సరిచేయడం జరుగుతుందని తాసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. గ్రామ సరిహద్దులు నిర్ధారించడం, గ్రామంలో గల ప్రభుత్వ భూముల యొక్క సరిహద్దులను కొలత వేసి నిర్ధారించడం, రైతు వారీ భూములను సర్వే చేసి రీ సర్వేరికార్డులుతయారుచేయడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు మరియు రైతులు అందరూ గ్రామంలో గల గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ సర్వేయర్ లకు సహకరించాలని కోరారు

# బదిలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



**తాళ్లపూడి, జులై 30, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామ పంచాయతీ నుండి బదిలీ పై వెళ్లిన సచివాలయం సిబ్బంది కి గ్రామ సర్పంచ్ గండి రాంబాబు, ఉప సర్పంచ్ దండమూడి.శేషగిరి రావు, పంచాయతీ సెక్రెటరీ డిసిఎస్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవా రం ఘన సన్మానం జరిగింది. ఎంతో అంకితభావంతో ఇప్పటి వరకు ఈ గ్రామంలో వారి సేవలను అందించినందు కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బదిలీ కాబడిన సిబ్బంది మణి కుమార్, భారతి కరుణా సుధీర్, పద్మ, ఇతర సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కవిత్వానికి మానవత్వ పరిమళాలు అద్దిన కవి సినారె.

రసధుని సాహితీ సభలో వక్త మామిడిశెట్టి.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి కొట్టి రామం. జూలై. 30.**కవిత్వానికి మానవత్వ పరిమళాలు అద్దిన కవి ,బహుముఖ ప్రజ్ఞాన శాలి సి. నారాయణరెడ్డి అని వక్త మామిడిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. రసధుని సాహితీ సంస్థ నెల వారి కార్యక్రమం లో భాగం గా పాలకొల్లు శ్రీ సరస్వతి శిసుమందిర్ ఉన్నత పాఠశాల లో జరిగిన సి నా రె సాహిత్యం అంశం పై మామిడిశెట్టి శ్రీనివాసరావు ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ సి నారాయణరెడ్డి 70 సంవత్సరాలు గా కవిత్వం రాస్తూనే ఉన్నారని వివిధ సాహిత్య ప్రక్రియలలో మొత్తం 90 రచనలు చేశారన్నారు కర్పూర వసంతరాయలు ,నాగార్జున సాగరం విశ్వంభర మంటలూ మానవుడూ మట్టిమనిషి ఆకాశం ప్రపంచపదులు గజల్స్ వంటి ఎన్నోరచనలు చేసి కవిత్వానికి మానవత్వ పరిమళాలు అద్దారని కవిగా అధ్యాపకుడిగా తత్వవేత్తగా సినీగేయ రచయితగా అభ్యుదయవాదిగా ఎనలేనికీర్తి ప్రతిష్టలు పొందడమే కాక పద్మశ్రీ, పద్మవిభూషణ్ వంటి పురస్కారాలతో పాటు దేశ అత్యున్నత జ్ఞానపీఠ్ పురస్కారాన్ని పొందారని కొని యాడారు.వారి రచనలను సభకు పరిచయం చేసి విశ్లేషించి సభికుల్ని రంజింపచేశారు. డా.సి.నారాయణరెడ్డి గారిని సినీ గేయ రచయిత అనుకుంటారని సి నా రె కు అన్ని సాహిత్య ప్రక్రియలతోనూ బలీయమైన పరిచయం ఉందని రసధుని సాహితీ సంస్థ అధ్యక్షులు కొట్టి భాస్కరరావు అన్నారు.సభలో తొలుత రసధుని ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకట రత్నం స్వాగతం పలుకగా ముఖ్యఅతిథిలుగా సరస్వతి శిసుమందిర్ అధ్యక్షులు వేగేశ్న వెంకట తిరుపతి రాజు హరివిల్లు అధ్యక్షులు వంగా నరసింహరావు వేదిక నలంకరించారు. రసధుని సలహామండలి సభ్యులు సివివి సత్యనారాయణమూర్తి ప్రధాన వక్త ను సభకుపరిచయం చేశారు. కలిదిండి వెంకట పతి వర్మ ఈ సభలో గుండా రామకృష్ణ కొల్లి నరసింహ మూర్తి,



రాజా తాతయ్య, వామనమూర్తి, రాయి సూరిబాబు,పుత్సల నాగలింగేశ్వరరావు ఇనుకొండ శేషాద్రి, బొక్కా నరసింహమూర్తి, కటికరెడ్డి చంద్ర, చెరుకూరి శ్రీనివాసరావు, వున్నమట్ల ప్రేమకుమార్ తదితరులు మరియు సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పని చేసిన నాయకుడు సానుబోయిన గోపాలకృష్ణ.

భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.

**పోడూరు / పెనుమంత్ర,జులై 30,ప్రకాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**తెలుగుదేశం పార్టీ కి అంకితభావంతో పనిచేసిన నాయకుడు మాజీ ఏఎంసీ చైర్మన్ సానబోయిన గోపాలకృష్ణ సేవలు మరువు రానివ్వని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంత్ర మండలం మల్లిపూడి గ్రామంలో సాన బోయిన గోపాలకృష్ణ భౌతిక కాయానికి పుష్పగుచ్చాల నుంచి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు భగవంతుడు ఆ కుటుంబానికి ఓదార్పును కలిగించాలని కోరారు. ఆయన వెంట తనయుడు పితాని వెంకట సురేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలగలబులి రామిరెడ్డి, జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట్ కార్తీక్, మాజీ ఎంసీ చైర్మన్ నల్లిమిల్లి నర్సిరెడ్డి, గుడిమెట్ల సుందర్ రామిరెడ్డి, గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బొక్క నాగేశ్వరరావు ఎంపీటీసీ దండు నాగమణి, తమనంపూడి సత్యనారాయణ రెడ్డి (టి ఎన్) సొసైటీ అధ్యక్షులు జవ్వాది



సురేష్ కండిబోయిన శ్రీనివాస్, కోయ నాగ వెంకటపోతురాజు, మాజీ సర్పంచ్లు కర్రీ సుబ్బారెడ్డి, గండి శ్రీనివాసరావు, గంటా శ్రీను, నీటి సంఘం అధ్యక్షులు ఇందుకూరు నరసింహారాజు( చెరుకువాడ రాజు) కడలి ఏడుకొండలు, గంటా వాసు గూడూరు మురళి చింతపల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవరంలో ఆర్వో ప్లాంట్ నిర్మించిన పెద్దాపురం లలిత ఎంటర్ప్రైజెస్







ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో పెద్దాపురం లలిత ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆర్థిక సహాయంతో నిర్మించిన ఆర్వో ప్లాంట్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లలిత ఎంటర్ప్రైజెస్ అధినేతలు మట్టే సత్య ప్రసాద్, మట్టె శ్రీనివాస్, లలిత ఎంటర్ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మట్టి ఆదిశంకర్ హాజరై వాటర్ ప్లాంట్ కృష్ణవరం ప్రజలకు అంకితం చేశారు. ముందుగా కృష్ణవరం గ్రామానికి చేరుకున్న వారికి కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోదిరెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి శుద్ధిచేసిన త్రాగునీరు అందించిన లలిత ఎంటర్ప్రైజెస్ అధినేతలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించిన సుబ్బారావు ఈ సందర్భంగా మట్టే శ్రీనివాస్, ఆదిశంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృష్ణావరం గ్రామంలో త్రాగునీటి కష్టాలు తీర్చడానికి ఆర్వో ప్లాంట్ కావాలని అడగడం జరిగిందని వెంటనే ఏర్పాటు చేసామని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చిన్న గ్రామం అయిన కృష్ణవరం లో ఈరోజు ఆర్వో ప్లాంట్ ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, సొసైటీ చైర్మన్ తోట గాంధీ, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, గండే కాశి, ఎంపీడీవో హరికృష్ణ, భూపాలపట్నం ప్రసాద్, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాఠం శెట్టి మురళీకృష్ణ, పాఠం శెట్టి రవి, కుంచె తాతాజీ, బొడ్డేటి సుమన్, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానం-2020 అనే అంశం పై జాతీయ కార్యశాల.

**పోడూరు / పాలకొల్లు, జులై 30,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల పాలకొల్లు నందు బుధవారం హిస్టరీ, ఎకనామిక్స్,పొలిటికల్ సైన్స్,కామర్స్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యం లో జాతీయ విద్యా విధానం-2020 అనే అంశం పై జాతీయ కార్యశాల నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తిరువీధుల రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మేనేజ్ మెంట్ స్టడీస్ సీనియర్ ఆచార్యులు డా బెల్లంకొండ రాజశేఖర్ హాజరయ్యారు. వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నూతన విద్యా విధానం 2020 లో చేసినటువంటి సంస్కరణల గురించి అటు అధ్యాపకులు ఇటు విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా అధ్యాపకులు తమ నైపుణ్యాలను ఏ విధంగా పెంపొందించుకోవాలి. విద్యార్థుల భవిష్యత్ కు ఎటువంటి పాఠ్యాంశాలు రూపకల్పన చేయాలి, ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాలను ఉపయోగిం చుకుంటూ బోధన ఎలా చేయాలి,నేటి సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థి జీవితాన్నిఎలా తీర్చిదిద్దాలి అందుకు అనుగుణంగా అధ్యాపకులు నిరంతర అభ్యాసకులుగా మారవలసిన పరిస్థితిని వివరించారు.విద్యార్థినీ విద్యార్థులు సృజనాత్మక



శక్తిని నైపుణ్యాలను పార్టిసిపేషన్ లెర్నింగ్ ద్వారా తెలుసుకోవాలని అదేవిధంగా మల్టీ డిస్పినరి కోర్సులు మరియు స్థానిక విద్యార్థులకు అందుబాటులో ఉన్నటువంటి కోర్సులు యొక్క వివరాలను తెలియజేశారు . 2047 నాటికి విశ్వంలో భారత్ ముందుండే విధంగా జాతీయ విద్యా విధానాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తయారు చేశారని దానికి అనుగుణంగా విద్యార్థులు తమ యొక్క నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఐసి ప్రెసిడెంట్ శ్రీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శ్రీ కె భద్రాచలం, కన్వీనర్ డాక్టర్ ఎం రామకృష్ణ, మెంబర్స్ డాక్టర్ వి యామిని, డాక్టర్ వి విజయలక్ష్మి, తెలుగు విభాగధిపతి డాక్టర్ బూసి



వెంకటస్వామి, అర్థశాస్త్ర విభాగధిపతి డాక్టర్ సిహెచ్ ఉషారాణి, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఇతర కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే జరిమానా విధిస్తాం

ఎంపీడీవో ఎస్. వేణుగోపాల్ రెడ్డి

ప్లాస్టిక్ నివారణ పై అధికారుల నిఘా ఎక్కడ? ప్రజా జ్యోతి న్యూస్ కథనానికి స్పందన



**తాళ్లపూడి, జూలై 30, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం లో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు ఆందోళన చెందుతున్నారు అనే వార్త ప్రజాజ్యోతి న్యూస్ లో ప్రచురించిన విషయం పాఠకులందరికీ తెలిసిన విషయమే. ఈ సందర్భంగా ఎంపీడీవో. వేణుగోపాల్ రెడ్డి బుధవారం మాట్లాడుతూ తాళ్లపూడి మార్కెట్ లో ఫాస్ట్ ఫుడ్, కర్రీ పాయింట్స్, పానీ పూరి, కిరాణా, మరియు టీ దుకాణదారులు ప్లాస్టిక్ వాడుతున్నట్టు సమాచారం రావడంతో పలు వ్యాపార వేత్తలకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. మొదటి విడతగా 5000 రూపాయలు రెండో విడతగా 10000 రూపాయలు జరినా మా విధిస్తామని, దుకాణదా రులలో అప్పటికి చైతన్యం రాకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. వేడి వేడి టీ కవర్లో పార్సిల్ అలాగే వేడి వేడి కూరలు వంటివి ప్లాస్టిక్ కవర్ల లో పార్సిల్ చేయడం అవి తినడం వలన క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని ప్రజలం దరూ గమనించాలని ఆయన కోరారు

## బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో నాణ్యత తప్పనిసరి:

ఎండి సునీత



**బాపట్ల జూలై 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఏపీ ఎస్‌డబ్ల్యూసీ మేనేజింగ్ డైరెక్టర్ సునీత పేర్కొన్నారు. బాపట్ల, చీరాల, పర్చూరు మండలాల్లోని కొనుగోలు కేంద్రాలు, గోదాములను బుధవారం ఆమె తనిఖీ చేశారు.రైతుల నుంచి కొనుగోలు చేసే పొగాకు తేమ శాతం ఖచ్చితంగా పరిశీలించాలని, నిల్వ గోదాముల సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. జిల్లా గోదాములు నిండితే పొరుగు జిల్లాలకు తరలించే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్ మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ, మార్కెటింగ్ అధికారి రమేష్‌బాబు తాసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు

## వరదలపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి:

కలెక్టర్ మురళి అధికారులకు ఆదేశాలు



**బాపట్ల జూలై 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వరదల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. బుధవారం కొల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు.ప్రకాశం బ్యారేజీలో ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో, శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి విడుదలవుతున్న నీరు ప్రభావం చూపే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. కరకట్టపై ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక ఇంజనీర్, సచివాలయ సిబ్బంది, పోలీసులు నియమించాలని సూచించారు. కరకట్ట బలహీనతలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రేపల్లె డివిజన్లోని లంక గ్రామాల్లో 30 వేల మంది నివసిస్తున్నారని, వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు గల వివరాలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ప్రతి 30 మందికి ఒక బోటు, రిలీఫ్ కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, రవాణా వసతులు సిద్ధంగా ఉంచాలన్నారు.జిల్లాలో అధికారులందరూ సెలవులు తీసుకోకుండా ప్రధాన కార్యాలయాల్లో ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో వరదలకు సంబంధించిన ప్రతి గ్రామానికి జీఎస్‌డబ్ల్యూస్ సిబ్బంది, పోలీసులు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ సమావేశంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, ఇరిగేషన్, ఎంపీడీవోలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కలసపాటి మస్తానయ్య పక్షవాతంతో బాధపడుతున్న పెన్షన్ అందడం లేదు.



**కలసపాడు ప్రజా జ్యోతి (జూలై 30)** కలసపాడుకు చెందిన సుబ్బమ్మ తన భర్తకు మూడు సంవత్సరాల క్రితం పక్షవాతం రావడంతో మంచానికే పరిమితమయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు పళ్ళుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగిన తన భర్తకు పింఛన్ రావడంలేదని కన్నీటి పర్యాంతమయ్యారు సీఎం చంద్రబాబు స్పందించి తన కుటుంబాన్ని న్యాయం చేయాలని ఆమె కోరారు కనీసం పూట గడవడానికి ఇబ్బందిగా ఉందని ఆమె బాధ పడ్డారు ఉన్న ఒక ఎకరం ఉన్న ఒక ఎకరం భూమి అమ్ముకొని ఆపరేషన్ చేయించామని తెలిపారు. వే టు న్యూస్ లో వచ్చిన వార్త కథనానికి స్పందించి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారు మరియు రితీష్ రెడ్డి గారు కొత్త పెన్షన్లను ప్రభుత్వం ఇంకా మంజూరు చేయలేదని త్వరలో మంజూరు చేసే పెన్షన్లలో మస్తానయ్యకు పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రితిష్ రెడ్డి గారు ఆదేశాలతో కలసపాడు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ కలసపాటి సుబ్బమ్మ మస్తానయ్య దంపతులను కలిసి త్వరలో పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చి. అంతవరకు కుటుంబం గడవడానికి ఆర్థిక సాయం అందించారు

## బ్యాంకుల భద్రతపై సమీక్ష సమావేశం



**బాపట్ల జూలై 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మోయిన్ నేతృత్వంలో చీరాల పట్టణంలోని పాపరాజు తోట బాపనమ్మ కళ్యాణ మండపంలో బ్యాంకు అధికారులతో భద్రతా సమీక్షా సమావేశం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా సీసీ కెమెరాలు క్రియాశీలంగా పనిచేసేలా చూసుకోవాలని, డేటాను కనీసం 30 రోజులు భద్రపరచాలని సూచించారు. ఏటీఎంల వద్ద రాత్రి వేళలలో లైటింగ్, భద్రతా సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమానాస్పద వ్యక్తుల విషయాన్ని 112 లేదా 100 నెంబర్‌కు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర సందర్భాల్లో పోలీసుల ఫోన్ నెంబర్లు బ్యాంకు సిబ్బందికి అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీసు, బ్యాంకు అధికారుల మధ్య సమన్వయం ద్వారా ప్రజల ఆస్తిని కాపాడే చర్యలు మరింత బలోపేతం అవుతాయని డీఎస్పీ మోయిన్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో చీరాల పట్టణ, రూరల్, వేటపాలెం పోలీస్ స్టేషన్‌లు, మరియు వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం




**బద్వేల్ జూలై 30 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నకేశం పల్లెలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అలాగే స్థానిక ప్రజలు పలు సమస్యలను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారి దృష్టికి తీసుకువెళ్లారు ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులకు వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారమే ముఖ్యదేయంగా పనిచేస్తా :

సత్యనారాయణ రాజు అత్యంత ఘనంగా లంకలకోడేరు సొసైటీ త్రిసభ్య కమిటీ పదవి స్వీకారం
రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి సొసైటీలే ఆధారం
రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆశీస్సులతో కమిటీల నియామకం
సొసైటీ చైర్మన్ గా పెన్మెత్స సత్యనారాయణ రాజు, పర్సన్స్ గా నిల్లా వీరభద్ర రావు, యర్రంశెట్టి నాగ వెంకట సత్యనారాయణమూర్తి పెద్దల ఆశీస్సులు, సత్కారాలతో ఘనంగా సొసైటీ త్రిసభ్య కమిటీ పదవి స్వీకారం




**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోదూరు, జూలై – 30 :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తానని లంకలకోడేరు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్గా పదవీ స్వీకారం పొందిన పెన్మెత్స సత్యనారాయణ రాజు అన్నారు. లంకలకోడేరు లో బుధవారం లంకలకోడేరు విశాల సహకార పరపతి సంఘం నూతన ( సొసైటీ త్రిసభ్య కమిటీ ) పదవి స్వీకారం అట్టహాసంగా పెద్దల ఆశీస్సులు ఘన సత్కారాలతో ఘనంగా నిర్వహించారు. నూతన కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఆర్డీవో దాసిరాజు, పాలకొల్లు ఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, బిజెపి రాష్ట్ర నాయకులు ఉన్నమట్ల కబర్ధి, బిజెపి పాలకొల్లు నియోజకవర్గ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు, నాయకులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, బి. రామభద్రరాజు, దాసరి రత్నరాజు, పాలవలస తులసిరావు, తదితర నాయకులు హాజరై మాట్లాడుతూ సొసైటీ ఏర్పాటుతోనే రైతుల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని ఆ దిశగా పనిచేసినప్పుడే సొసైటీలు బలోపేతం అవుతాయన్నారు. రైతుల ప్రయోజనాలకు లంకలకోడేరు సొసైటీ ఎప్పుడు ప్రత్యేక గుర్తింపు పొందింది అన్నారు. రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు పార్టీ కోసం కృషి చేసే నాయకులను గుర్తించి పదవులు అందిస్తారన్నారు. అన్ని సామాజిక వర్గాలకు సమన్వయం కలిగేలా సొసైటీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాలకొల్లు నియోజవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, సొసైటీ అధ్యక్షులు, నీటి సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య వర్తక సంఘం ఎన్నికల బరిలో నిలిచిన కొండపల్లి చిన్న సుబ్బారావు ను గెలిపించుకుందాం



**బద్వేల్ జూలై 30 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆర్యవైశ్య వర్తక సంఘం ఎన్నికల్లో భాగంగా ఆర్యవైశ్యులంతా ఏకమై ఈసారి ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న కొండపల్లి చిన్న సుబ్బారావు కు ఆర్యవైశ్య సోదర సోదరీమణులంత తమ మద్దతులను తెలిపి ఆగస్టు నెల మూడో తేదీన నిర్వహించబోయే ఆర్యవైశ్య వర్ధక సంఘం ఎన్నికల్లో కొండపల్లి చిన్న సుబ్బారావుకు కేటాయించిన కుర్చీ గుర్తుపై ప్రతి ఒక్కరు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కనుమర్లపూడి శ్రీ రామచంద్ర వరప్రసాద్ పిలుపునిచ్చారు.. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక వాసవి అపార్ట్మెంట్ ఆవరణలో ఆర్యవైశ్య సోదరులు అందరితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన వ్యక్తి ఏకపక్ష ధోరణి నిర్ణయాలతో ఆర్యవైశ్యులందరినీ ఇబ్బందులు గురి చేయడం జరిగిందని, పదవికి ముందు ఒక మాట పదవి వచ్చిన తర్వాత ఒక మాట అన్న ధోరణిలో నిలకడలేని నిర్ణయాలతో ఆర్యవైశ్య సోదరులు అందరిని ఇబ్బందులకు గురి చేశారని ఈసారి మనమంతా ఏకధాటిగా నిలబడి కొండపల్లి చిన్న సుబ్బారావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# ‘బాబు షూరిటీ మోసం గ్యారంటీ’

కార్యక్రమంలో కోన రఘుపతి విమర్శల మోత




**బాపట్ల జూలై 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పదవి దక్కాలంటే ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి పదవిలోకి వచ్చిన నాయకులు, నేడు అదే అబద్ధాల మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారు అంటూ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి తీవ్రంగా మండిపడ్డారు. బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రాష్ట్ర పాలనపై పలు ఆరోపణలు చేశారు. ఇప్పుడు ఏదైనా పదవి కావాలంటే బాబు షూరిటీ ఇవ్వాలి ఇది ప్రజాస్వామ్య పాలనా పరిపాటా ఇది గ్యారంటీ కాదు, ప్రజల బతుకుల మీద మోసం అంటూ ఘాటుగా స్పందించారు. రాష్ట్రంలో పాలన అనేది ప్రజల చేతుల్లో లేకుండా బయట నుంచి శాసించే స్థితి ఏర్పడిందని, దీనికి బాబు షూరిటీ వ్యవహారాలే నిదర్శనమని విమర్శించారు. తప్పుడు హామీలు, ఫేక్ అభయాలు, నియామకాల్లో అవినీతిని బాబు షూరిటీ మాటలతో కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బాబు గ్యారంటీ ఇస్తే నియామకాలు వచ్చేస్తాయంటూ కొందరు చెప్పుకుంటున్నారు. కానీ ఆ గ్యారంటీల వెనుక లక్షలాది నిరుద్యోగుల జీవితాలు తుడిచిపెట్టబడ్డాయి. ఇది చిన్న విషయం కాదు ఇది ప్రజల మనోభావాలపై దాడి అని కోన రఘుపతి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మోసపూరిత పాలన వెనుక ఉన్న అసలైన ముఖాల్ని చూపించేందుకు తాము నిశ్చయించామని చెప్పారు. గ్రామస్తులతో జరిగిన చర్చలో యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అనేక ప్రశ్నలు సంధించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 30.** పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండలాలకు చెందిన 83 మందికి 61 లక్షల రూపాయల విలువైన చెక్కులను రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం పాలకొల్లులో మంత్రి కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పేద వారి వైద్య చికిత్సలకు అయిన ఖర్చును వారికి కూటమి ప్రభుత్వం చెల్లిస్తున్నదన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో ఇంతవరకు అయిదు కోట్ల ఏభై లక్షల రూపాయలు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి అంద చెయ్యటం జరిగిందన్నారు ప్రధానమంత్రి మోడీ సహకారంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజలకు సు పరిపాలన అందిస్తున్నారన్నారు. కూటమి నాయకులు రాష్ట్ర స్థాయినుండి గ్రామ స్థాయి వరకు సేవా భావం తో పనిచేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. నియోజకవర్గం కూటమి నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## బధిర విద్యార్థులకు అవగాహన కల్పించిన వెదుళ్ళపల్లి పోలీసులు



**వెదుళ్ళపల్లి జూలై 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మంచి స్పర్శ చెడు స్పర్శల తేడా, వ్యక్తిగత భద్రతపై కీలకమైన అంశాలను బధిరుల సంకేత భాషలో వివరించారు. బాలలపై లైంగిక నేరాల నివారణ చట్టం (ఫోక్సో) గురించి, మహిళల కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగం గురించి, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 వంటి టోల్ ఫ్రీ నంబర్ల ప్రాముఖ్యతను కూడా వివరించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించబడిందని, భవిష్యత్తులో మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపడతామని ఎస్.ఐ భాగ్యరాజ్ తెలిపారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన - మాజీ మంత్రి దాడిశెట్టి రాజా



**అన్నవరం జులై 30 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం స్వర్గీయ మాజీ జెడ్పీటిసి మరియు మాజీ ఎంపీపీ అంగులూరి అరుణ్ కుమార్ తండ్రి తుని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుశీల మామయ్య అంగులూరి అప్పారావు ఇటీవల కాలంలో స్వర్గస్తులైన కారణంగా కుటుంబ సభ్యులను పరామర్శించి నేను ఉన్నాను అని భరోసా కల్పించిన మాజీ మంత్రివర్యులు కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఆయన వెంట తొండంగి మండల పార్టీ ప్రెసిడెంట్ వీరబాబు కొత్తపల్లి సర్పంచ్ బెక్కం చంద్రగిరి కోదాడ సర్పంచ్ బూర్తి నాని మురాల శెట్టి సత్తిబాబు నడిపల్లి కృష్ణ నాగం గంగ బాబు పెంద్యాల బాబి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అన్నవరం లో యువతకు ట్రాఫిక్ అవగాహన పోలీసుల కౌన్సిలింగ్



**అన్నవరం, జూలై 30 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం హరి రాజు మరియు ప్రత్తిపాడు సూరి అప్పారావు పర్యవేక్షణలో అన్నవరం పోలీసులు ట్రాఫిక్ నియమాలు పాటించకుండా వాహనాలు నడుపుతున్న యువకులపై చర్యలు తీసుకున్నారు. అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కూళ్లు, కళాశాలల దగ్గర డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న యువకులను అదుపులోకి తీసుకుని, దాదాపు 30 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎస్ఐ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన, ఈవ్ టీజింగ్, డ్రగ్స్, ర్యాగింగ్ వంటి అంశాలపై వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రమాదాలు నివారించాలంటే నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని యువతకు ఎస్ఐ సూచించారు. మొదటి తప్పిదంగా పరిగణించి హెచ్చరికతో పాటు కనీస జరిమానాలు విధించి వాహనాలను వదిలినట్లు పోలీసులు తెలిపారు.

## అవ్వారి వారి పెళ్లి వేడుక లో పాల్గొన్న మురళిరాజు



**కాకినాడ జులై 30 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ధర్మవరం గ్రామానికి చెందిన అవ్వారి సత్తిబాబు కుమారుడు వరప్రసాద్ వివాహ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదిస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో నల్ల వెంకటేష్ గారు, బర్ల శ్రీను గారు, అవ్వారి రాజుబాబు గారి(బ్రదర్స్)గుద్దటి ప్రసాద్ గారు,గుద్దటి గోవిందు గారు,గుద్దటి రాఘవ గారు,గుద్దటి సత్తిబాబు గారు, మడబాల బాబ్జి గారు,పంపనబోయిన మణికంఠ గారు,అప్పికొండ విజయ్ కుమార్ గారు,గవర శ్రీను గారు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ ప్రతిభ విద్యాలయలో ఈగల్ క్లబ్ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై లక్ష్మికాంతం



**కాకినాడ జూలై 30 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం అన్నారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో విద్యార్థినీ విద్యార్థులకు ఎస్సై లక్ష్మికాంతం ఈగల్ క్లబ్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎస్సై ఎస్ లక్ష్మికాంతం ఈగల్ క్లబ్ ఆవశ్యకత గురించి వివరిస్తూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్థాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. చెడు స్నేహాలకి దూరంగా ఉంటూ చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారుల ఆదేశాలతో ఈగల్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు,ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఏవో నాగేశ్వరరావు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించిన ఎస్సై ఎస్ లక్ష్మికాంతంకి అభినందనలు తెలియజేస్తూ,ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల భావిపట్ల అవగాహనను పెంపొందించడంలో ఎంతో సహాయపడతాయని అభిప్రాయపడ్డారు.

# ప్రాథమిక దశలోనే క్షయ వ్యాధిని గుర్తించాలి

**బద్వేల్ జులై 30 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలోని మన్యం వారి పల్లి గ్రామం నందు సంచార వైద్య వాహనం(104) ను సందర్శించి అక్కడ టీబీ ముక్తి భారత్ అభియాన్ లో భాగంగా ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం రావడం, గల్లలో రక్తం పడటం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చాతిలో నొప్పి, ఆయాసంగా ఉండడం మెడ నరాల దగ్గర వాపు వంటి పై లక్షణాలు ఉంటే వెంటనే అట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల్ల పరీక్ష చేయించుకోవాల్సిందిగా క్షయ వ్యాధి పర్యవేక్షకులు నరసింహ ప్రసాద్ గ్రామ ప్రజలకు తెలియజేశారు. షుగర్ వ్యాధిగ్రస్తులు కాని, పొగ తాగే వారు, మద్యపానం సేవించేవారు, 18 కేజీల కంటే తక్కువ బరువు కలిగిన వారు, గత ఐదు సంవత్సరాలలో టీబీ వచ్చిన వారు, దీర్ఘకాలిక జబ్బులు ఉన్నవారు తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గాని లేదా సామాజిక ఆరోగ్య కేంద్రం బద్వేల్ లో గాని పరీక్షలు చేయించుకోవాల్సిందిగా మన్యం వారి పల్లె ప్రజలకు ఆయన తెలియజేశారు. ప్రాథమిక దశలోనే టీబీ ని గుర్తించి చికిత్స అందించడం ద్వారా పూర్తిగా నయమవుతుందన్నారు చికిత్స సమయంలో పౌష్టికాహారం కోసం ప్రభుత్వం వారి ఖాతాల్లో వెయ్యి రూపాయలు జమ చేయడం కూడా జరుగుతుందన్నారు. క్షయ వ్యాధిని తొందరగా గుర్తించి చికిత్స అందించడం వల్ల అది ఇతరులకు వ్యాపించదన్నారు. కాబట్టి క్షయ వ్యాది గురించి అవగాహన కలిగి క్షయ రహిత భారతం నిర్మించడంలో సమాజం బాధ్యత వహించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం నందు క్షయ



వ్యాధి పర్యవేక్షకులు నరసింహ ప్రసాద్ లాబ్ సూపర్వైజర్, బ్రహ్మారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రజియా సుల్తానా, ఎం ఎల్ హెచ్ పి ఆన్సర్ ఏఎన్ఎం శంకరమ్మ మరియు ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం పాల్గొన్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ





**(ప్రజా జ్యోతి పత్రిక) జులై 30** క్రిష్ణగిరి మండలం .ఎర్రగుడి గ్రామంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్ పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి కంగాటి శ్రీదేవమ్మ గారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం 13 నెలల పాలనలో ప్రజలకు 13 లోకాలు చూపించిందని విమర్శించారు. కొత్తగా ఒక్క పింఛన్ మంజూరు చేయకపోయినా రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల పింఛన్లు తొలగించారని ఆరోపించారు. రైతులకు విత్తనాలు,ఎరువులు, అన్నదాత సుఖీభవ ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు.హామీలపై ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రెడ్ బుక్ పేరుతో పోలీసులచే అక్రమ కేసులు నమోదు చేయడం, వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. 14 ఏళ్లు సీఎంగా అనుభవం ఉన్న చంద్రబాబు రూ.1.81 లక్షల కోట్ల అప్పు చేసి ఒక్క పథకం కూడా అమలు చేయలేకపోయారన్నారు. ఆ డబ్బంతా ఎక్కడికి వెళ్లిందని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. చంద్రబాబు ఏ విధంగా మోసం చేశారో ప్రజలు ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. గత వైఎస్సార్సీపీ, ప్రస్తుత టీడీపీ పాలనలో తేడాను ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కే ఈ సుభాషిని,ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్ పార్టీ జిల్లా సెక్రెటరీ కటారుకొండ మాధవరావు, ర్రగుడి గ్రామం ,క్రిష్ణగిరి మండలం వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# వీధి కుక్కల బారి నుండి పట్టణ ప్రజలను కాపాడాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో గారికి వినతి

**బద్వేల్ జూలై 30 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తూ చిన్నారులు, ప్రజలపై దాడులు చేస్తున్న వీధి కుక్కలపై మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడడాన్ని నిరసిస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ..... బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా వీధి కుక్కలు సంచరిస్తూ వివిధ పనుల కొరకు వీధులలో తిరుగుతున్న ప్రజలపై పిల్లలపై వీధి కుక్కలు పెద్ద ఎత్తున దాడి చేసి గాయపరుస్తున్నప్పటికీ వీధి కుక్కలను నియంత్రించడంలోని గాని కుక్కలను పట్టణ వెలుపలికి తరలించడానికి అవసరమైన చర్యలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు, పాలకవర్గం వైఫల్యం చెందారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులకు పట్టణ ప్రజలపై అధిక పనులు విధించడంలో మరియు ముక్కు పిండి పన్నులు వసూలు చేసి మున్సిపల్ ఖజానాకు జమ చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రతినిత్యం కుక్కకాటుకు బలై ఎన్నో ఇబ్బందులు గురవుతున్న పట్టణ ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ లేదని కుక్క కాటుకు గురైన సందర్భంగా కమిషనర్ గారు హడావుడి చేసి కంటి తుడుపు చర్యలు తప్ప శాశ్వత ప్రతి పాధికన వీధి కుక్కలను నియంత్రించుటకు అవసరమైన చర్యలను చేపట్టడం లేదని వారు విమర్శించారు. డివిజనల్ మెజిస్ట్రేట్ గా తమరు జోక్యం చేసుకొని పట్టణ ప్రజలు పిల్లలు కుక్క కాటు వలన వచ్చే రేబిస్ వ్యాధి బారిన పడకుండా మున్సిపల్ పాలకవర్గం మున్సిపల్ అధికారులు వీధి కుక్కల శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని వారు కోరారు స్పందించిన ఆర్డీవో గారు పట్టణంలో కుక్క కాటు వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమేనని ఈ సమస్య పరిష్కరించుటకు మున్సిపల్



కమిషనర్ గారితో సంప్రదించి తగు ప్రణాళికలు రూపొందించి వీధి కుక్కలను నియంత్రించుటకు తగు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష-కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, ఉపాధ్యక్షులు పత్తూరు యువరాజు,సోమేసుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల బంగారు భవిష్యత్తు కోసం పిల్లలను పుస్తకాలకు దగ్గర చెయ్యాలి

మరో గ్రంథాలయ ఉద్యమ కార్యకర్తలు

**(ప్రజా జ్యోతి న్యూస్) జులై 30** కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి లో హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు మరో గ్రంథాలయ ఉద్యమ కార్యదర్శి హరి సింహ నాయుడు మరో గ్రంథాలయ ఉద్యమం కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొత్త తరాన్ని గురించి అందరం ఆలోచించాలని పిల్లలకు ఇవాళ ఇంటా బయటా ఆనందకరమైన వాతావరణం లేదని చదువులు కేవలం జ్ఞాపకశక్తికి పదునుపెట్టే పరికరాలయ్యాయ్యయని, పాఠశాలల్లో కళాశాలల్లో పిల్లలు తెలుగు భాష చదవలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. పిల్లలకు తమలోని శక్తి సామర్థ్యాలను తెలుసుకునే అవకాశమే ఉండడం లేదని లలిత కళలు గురించి తెలియని పిల్లలు మన సంస్కృతిని గురించి తెలుసుకునే అవకాశమేలేదన్నారు. కథలు కవితలు నవలలు మొదలైన సాహిత్య ప్రక్రియల గురించి పిల్లలకు పరిచయమే ఉండడం లేదని యువతకు సాహిత్యం అంటే తెలియనే తెలియని పరిస్థితి కాలేజీలలో యువత పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉందని సెల్ఫోన్ ఇంటర్నెట్ సోషల్ మీడియా ఫోర్నోగ్రఫీ , మద్యం, సిగరెట్లు ,డ్రగ్స్ సినిమా , ప్రేమల ఆకర్షణలో యువతరం శక్తిహీనులుగా మారి పోతున్నారని హరి సింహ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు విద్యా కేంద్రాలు కూడా సరైన దిశా నిర్దేశం చేసే పరిస్థితి లో లేవని ఇంట్లోనూ బడిలోనూ గ్రంథాలయాలు అందుబాటులో లేకపోవడం వల్ల పుస్తకాల గురించి పిల్లలకు తెలిసే అవకాశమే లేనందున ఈ పరిస్థితులు ఇలా తయారవుతున్నాయని ఆ పిల్లల్ని మనం పట్టించుకోకపోతే ఎవరు పట్టించుకుంటారని సెల్ఫోన్లు పిల్లలను స్థిమితంగా



నిలువనీయడం లేదని సాహిత్యానికి సంబంధించిన కొత్తతరం పాఠకులను తయారు చేసుకోలేక పోతే మన సాహిత్యానికి కొనసాగింపనేది ఉండబోదని తెలిపారు. అందుకే మరో గ్రంథాలయ ఉద్యమం ఈ ఉద్యమం ద్వారా పుస్తకాలు కొనడం, పుస్తకాలు చదవడం ,గ్రంథాలయాలకు వెళ్లడం, గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం, ఇంట్లో మన పిల్లలకు మంచి పుస్తకాలను పరిచయం చేయడం చెయ్యలని పిలుపునిచ్చారు. శుభకార్యాలలో పుస్తకాలను బహుమతిగా ఇవ్వడం, మనం చదువుకున్న పాఠశాలలను సందర్శించడం, మన చుట్టూ ఉన్న పాఠశాలలకు వెళ్లడం పిల్లలతో పుస్తకాల గురించి మాట్లాడడం పుస్తకాలు పరిచయం చేయడం మన మిత్రులతో గ్రంథాలయాల ఏర్పాటు చేయించడం పుస్తకాలను డొనేట్ చేయడం మొదలైన పుస్తక సంస్కృతిని పెంచే కార్యక్రమాలను చెయ్యడమే ప్రధాన లక్ష్యంగా మరో గ్రంథాలయ ఉద్యమాన్ని రచయిత సామాజికవేత్త ఉపాధ్యాయుడు మంచి కంటి వెంకటేశ్వరరెడ్డి రాష్ట్రంలోని రచయితలు మేధావులతో కలిసి కార్యాచరణ చేస్తున్నారని వారికి సంపూర్ణ మద్దతుగా హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ ద్వారా పని చేస్తున్నామని సామాజిక అభివృద్ధి లో పుస్తకాల పాత్రను పెంచుదామని పుస్తకాలు చదివే అలవాటును పెంచుదామని హరి సింహ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సరస్వతి, వెంకట్రామిరెడ్డి, ఈశ్వరయ్య, మహేష్ వివిధ గ్రామాలకు చెందిన ఏకల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాత్రిపూట ఇళ్ల దొంగతనాల్లో ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్ బంగారు నగలు స్వాధీనం



**అన్నవరం జూలై 30 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా పోలీస్ అధికారి బిందు మాధవ్ ఆదేశాలతో, పెద్దాపురం ఉప మండల పోలీసు అధికారి శ్రీహరి రాజు గారి పర్యవేక్షణలో, ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు గారి నాయకత్వంలో అన్నవరం ఎస్సై మరియు సిబ్బంది రెండు రాత్రిపూట దొంగతనాల కేసుల్లో ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు.బుధవారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో కత్తిపూడి వద్ద ఈ ఇద్దరిని పట్టుకుని దొంగతనానికి సంబంధించిన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. 3 కేసులలో, దాదాపు అరవై మూడు గ్రాముల బంగారు నగలు రికవరీ చేశారు. అరెస్టు చేసిన ముద్దాయిలు: గెడ్డం రామ్ నవీన్ రమణ కుమారుడు, వయసు (25) సంవత్సరాలు, కెఎల్‌పురం గ్రామం, నర్సీపట్నం మండలం, అనకాపల్లి జిల్లా,మారి అలెక్స్ స్వామి వివేకానంద కుమారుడు, వయసు (25) సంవత్సరాలు, నర్సీపట్నం గ్రామం, అనకాపల్లి జిల్లా ఇంకొక నిందితుడు రౌతు మల్లేష్‌ను పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకోవాల్సి ఉన్నది.

## ప్లాస్టిక్ కవర్లు వద్దు,గుడ్డ సంచి ముద్దు

జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వి బ్రహ్మ రెడ్డి



**(ప్రజా జ్యోతి న్యూస్) కర్నూలు జులై 30.** గుడ్డ సంచి వాడే వారు 1000 ప్లాస్టిక్ కవర్లు భూమిలో పడకుండా కాపాడిన వారవుతారని,ఒక ప్లాస్టిక్ కవర్ భూమిలో కరిగిపోవడానికి చాలా సంవత్సరాలు పడుతుందని అది ప్రకృతికి చాలా వినాశనం కాబట్టి గుడ్డ సంచులే వాడాలని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మారెడ్డి ప్రజల్ని కోరారు. సమాజ హితం కోరే ప్రతి ఒక్కరు పర్యావరణ ప్రేమికులు మన అవసరాల నిమిత్తం గుడ్డ సంచిని వాడటం వల్ల ఈ భూమిని పర్యావరణాన్ని మనం రక్షించిన వాళ్ళం అవుతాం కాబట్టి ప్రతి ఒక్కరూ గుడ్డ సంచిని వాడండి అని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని రక్షించుకోవడంలో ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కృషి చేసుకోవాలని ఈ భూమి మన అందరిదని, రాబోయే తరాలకు మంచి భూమిని, మంచి నీటిని, మంచి గాలిని అందించాల్సిన కనీస బాధ్యత మనందరి పైన ఉందని ఈ పర్యావరణం మనల్ని కాపాడుతుందని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని చేతనైనంత పర్యావరణానికి మేలు చేసే పనులు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ నిర్వాహకులు మహమ్మద్ మియా ,ప్రతాపరెడ్డి,శేషాద్రి రెడ్డి, బి. శ్రీరాములు ,రమేష్ ధనుంజయ్, రామ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 24 వ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లు విడుదల



**(ప్రజా జ్యోతి న్యూస్) జులై 30** కర్నూలు నగరంలో ఆగస్టు 9,10,11, తేదీల్లో జరిగే సిపిఐ కర్నూలు జిల్లా 24 వ మహాసభల వాల్ పోస్టర్లను స్థానిక సీఆర్ భవన్ నందు మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షులు కె జగన్నాథం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప లు బుధవారం నాడు ఆవిష్కరించారు ఈ సందర్భంగా జగన్నాథం, మునెప్ప లు మాట్లాడుతూ నిత్యం పేద మధ్యతరగతి ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించడమే కాకుండా కూడు గూడు లేని నిరుపేదల కోసం దున్నేవాడికే భూమి కావాలని సమరశీల పోరాటాలు నిర్వహించి, లక్షల ఎకరాల సాగు భూమిని పేద ప్రజలకు పంచడమే కాకుండా ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇచ్చిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉందని అలాంటి సిపిఐ కర్నూలు జిల్లా 24వ మహాసభలు ఆగస్టు 9 10 11 తేదీల్లో కర్నూల్ నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ మహాసభలలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి చర్చ వేదిక కానున్నాయని ఈ మహాసభల విజయవంతం కోసం జిల్లా ప్రజానికం సహకరించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ కర్నూల్ నగర సహాయ కార్యదర్శిలు జి చంద్రశేఖర్ సి మహేష్, నగర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, బీసన్న, కుమారు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏపీ మహిళా సమాఖ్య, నగర కార్యదర్శి భారతి తదితరులు పాల్గొన్నారు

## బాపట్లలో ప్లాస్టిక్ పై మున్సిపాలిటీ దాడులు కమిషనర్ స్వయంగా తనిఖీలు

**బాపట్ల జూలై 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పురపాలక సంఘ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు బాపట్ల మున్సిపాలిటీ



పరిధిలో బుధవారం నుంచి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఉత్పత్తులు, వాడకంపై అధికారులు దాడులు ముమ్మరం చేశారు. కమిషనర్ స్వయంగా పలు ఫాన్సీ షాపులు, వ్యాపార సముదాయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ దాడుల్లో సుమారు 70 కిలోల నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం చేసుకుని, దుకాణదారులపై మొత్తం 7వేల రూపాయల అపరాధ రుసుము విధించారు. ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతిరోజూ ఈ రకమైన చర్యలు కొనసాగనున్నాయని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సిహెచ్ కరుణ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విజయభాస్కర్ కు శుభాకాంక్షలు తెలియజేసిన పోడూరు మండలం టిడిపి నాయకులు.



**పాలకొల్లు జులై 30 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పాలకొల్లు ఏఎంసి చైర్మన్ గా నియమితులైన కోడి విజయభాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన. పోడూరు మండల టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ గోట్టుముక్కలసూర్యనారాయణ రాజు,డీసీ చైర్మన్ పెన్మత్స రామభద్ర రాజు,నీటి సంఘం అధ్యక్షులు కుక్కల సత్యనారాయణ,వేడంగి పాలెం పిఎసిఎస్ అధ్యక్షులు మేడిశెట్టి బుజ్జి,పోడూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు(వాసు),వద్దిపర్రు గ్రామ కమిటీ సెక్రటరీ వడ్లపాటి మోహన రంగా, బూత్ కన్వినర్ తిరుమాని దుర్గాప్రసాద్, రైతు కమిటీ సభ్యులు కడలి చిన్ని,కోడి విజయభాస్కర్ కు శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ఏ కార్యకర్తను వదిలి పెట్టకుండా సమయం వచ్చినప్పుడు టిడిపి అధిష్టానం గుర్తించి తగిన పదవిని ఇచ్చి సత్కరిస్తుందని వారు తెలియజేశారు, దానికి ఉదాహరణగా కోడి విజయభాస్కర్ ని తీసుకోవచ్చని ఆయన పార్టీ విజయం కోసం కష్టపడి పని చేసి మంత్రి రామానాయుడు వెన్నంటే ఉండి నడిచినందుకు నేడు మంత్రి రామానాయుడు సహకారంతో ఎంతో పేరు ప్రఖ్యాతలు గల పాలకొల్లు ఏఎంసి కి చైర్మన్ అయ్యారని తెలిపారు.

# జిల్లాలో ఒకటో తారీకున 100% ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలి

**పింఛను పంపిణీ చేసేవారు లబ్ధిదారులతో గౌరవంగా మెలగాలి**

**పింఛన్ లబ్ధిదారులు అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిబి**



**రాయచోటిజూలై 30 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లాలో ఆగస్టు ఒకటో తారీఖున 100% ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలని, పింఛను పంపిణీ చేసేవారు లబ్ధిదారులతో గౌరవంగా మెలగాలని, ఒకటో తారీకు ఉదయం 7 గంటల నుంచి పంపిణీ జరగాలని, పింఛన్ లబ్ధిదారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పి డి డిఆర్డిఏ, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, ఎంపీడీవోలు, డి ఎల్ డి ఓ లు, ఎల్డీఎం, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆగస్టు 1న జరగబోయే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 31 వ తారీకు సాయంత్రం కల్లా నగదు మొత్తాన్ని బ్యాంకుల నుంచి విత్ డ్రా చేసుకొని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీకి అందుబాటులో లేని వారు, ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్నారు తప్ప మిగతా 99 శాతం పింఛన్ల పంపిణీ ఒకటో తారీకు నే జరగాలన్నారు. లబ్ధిదారులకు ముందస్తు సమాచారాన్ని టామ్ టామ్ మరియు ఇతర మాధ్యమాల ద్వారా అందించి వారు ఇంటి వద్దనే ఉండేలా చూడాలన్నారు. బదిలీపై నూతనంగా వచ్చిన సచివాలయ సిబ్బంది పింఛను లబ్ధిదారుల ఇంటి చిరునామాలను ముందే గుర్తించి పెన్షన్ పంపిణీ వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. పింఛను లబ్ధిదారుల నుండి నగదు తీసుకున్నట్లు సమాచారం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఒకటో తారీకు ఉదయం 7 గంటలకు పంపిణీ మొదలు పెట్టాలన్నారు. పింఛన్ల పంపిణీ జరిగేటప్పుడు ప్రజలందరూ గుమి కూడకుండా చూడాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మంత్రులు లేదా ఎమ్మెల్యేలు లేదా ఇతర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనేటప్పుడు ఏ ఇంటిలో అయితే పింఛను పంపిణీ జరుగుతుందో ఆ ఇంటి వారు మాత్రమే పింఛను పొందేలా చూడాలని, టెంటు వేసి ప్రజలందరినీ గుమి కూడేల చేయకూడదన్నారు. పింఛన్ల పంపిణీ పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పిడి డి ఆర్ డి ని, మండల ప్రత్యేక అధికారులను, ఆదేశించారు. అనంతరం స్వర్ణాంధ్ర - పి-4, ప్రధానమంత్రి సూర్య ఘర్ బిజిలి యోజన, అన్నదాత సుఖీభవ, తదితర అంశాలపై పలు సూచనలను చేశారు. ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ సత్యనారాయణ, ఎల్డిఎం ఆంజనేయులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులలో దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించండి**

**ఆర్థిక మోసాలను నివారించేలా చర్యలు తీసుకోవాలి**

**భద్రతా ప్రమాణాలపై జిల్లాలోని బ్యాంకర్లతో జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు సమీక్ష సమావేశం**






**రాయచోటి, జులై 30 (ప్రజా జ్యోతి)** బ్యాంకుల భద్రతా ప్రమాణాలపై జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు మాట్లాడుతూ.. బ్యాంకులలో దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బ్యాంకులలో సీసీ కెమెరాల వినియోగం గురించి ఆరా తీశారు. సీసీ కెమెరాలు రికార్డు అయ్యే దృశ్యం స్పష్టంగా కనపడేలా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ/ నిష్క్రమణ మార్గాలు క్యాష్ కౌంటర్లు, ఏటీఎంలు, లాబీలు అన్నింటినీ కవర్ చేసే విధంగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. నగదు రవాణా సమయంలో శిక్షణ పొందిన లైసెన్స్ కలిగిన ఆయుధం ఉన్న గార్డులను నియమించాలన్నారు. బ్యాంకు అనుసంధానంగా పనిచేసే గార్డు నుండి సిబ్బంది వరకు వారి వివరాలు తెలిసి ఉండాలి. ప్రతి బ్యాంకులో కూడా సెక్యూరిటీ గార్డులను నియమించాలి. ప్రధాన బ్యాంకులలో అధికంగా సెక్యూరిటీ గార్డులను నియమించాలి. అత్యవసర పరిస్థితుల్లో బ్యాంకులో ఏదైనా జరిగితే అలారం పోలీస్ స్టేషన్లో మ్రోగేలా ఏర్పాటు చేసుకోవాలి. బ్యాంకులోని అందరూ ఉద్యోగులు, మరియు ఔట్సోర్సింగ్ సిబ్బందిపై పోలీసు వెరిఫికేషన్ తప్పనిసరిగా జరిపించాలి. బ్యాంకు పరిసరాలలో ముఖ్యంగా రాత్రిపూట సరైన వెలుతురు కల్పించాలి. అత్యవసర కాల్ నెంబర్లు మరియు హెల్ప్ లైన్ నెంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలి. ప్రతి ఖాతాదారుడి లావాదేవీలను అప్రమత్తంగా గమనిస్తూ ఉండాలి. సైబర్ నేరగాళ్ల మీద దృష్టి పెట్టండి. ఓటీపీల గురించి ఖాతాదారులను హెచ్చరిస్తూ ఉండండి. బ్యాంకులలో అపరిచిత వ్యక్తులను గమనించినప్పుడు అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయండి. సీసీ కెమెరాల రికార్డు దృశ్యాన్ని కనీసం 6 నెలలు నిల్వ ఉండేలా భద్రంగా చూసుకోవాలి. ఎవరైనా ముఖం కనబడకుండా బ్యాంకుకు వస్తే వారిని ముఖం చూపించమని అడగాలి, అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి. అనుమానాస్పద బ్యాంకు ఖాతాలను పోలీసు వారు అడిగినప్పుడు వెంటనే అందించేలా పోలీసులకు సహకరించాలన్నారు. బ్యాంకు లోకి వచ్చిన ఖాతాదారులను హెచ్చరిస్తూ.. మోసాల గురించి తెలియజేస్తూ.. జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ.. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. కొన్ని ప్రదేశాలలో దొంగతనాలు జరిగిన సీసీటీవీ దృశ్యాలను బ్యాంకర్లకు ఐటీ కోర్ టీం సిబ్బంది స్క్రీన్ మీద చూపించారు. జిల్లాలోని పోలీసు అధికారులందరూ బ్యాంకులను సందర్శించి సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని బ్యాంకుల దగ్గరకు పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లి పాయింట్ బుక్ ను తనిఖీ చేసేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలలో ఆర్థిక సంస్థల పట్ల నమ్మకం పెరుగుతుందని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు (ఎస్పీ పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు, జిల్లా బ్యాంకర్ల ఎల్ డి ఎం, శ్రీ. ఆంజనేయులు గారు, ఎస్బిఐ, చీఫ్ మేనేజర్ మల్లేశ్వరరావు గారు. జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు, క్రైమ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజా రమేష్, సైబర్ సెల్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జాన్ జోసెఫ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటిక స్థలం కొరకు వినతి పత్రం




**రాయచోటి జూలై 30 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,వారి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,మేనల్లుడు మౌర్యా రెడ్డి,టిడిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి ల సహకారంతో స్థలం కేటాయించేలా కృషిమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,వారి సోదరులు నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి,మేనల్లుడు మౌర్యా రెడ్డి,టిడిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి ల సహకారంతో రాయుడు కాలని ప్రజలకు హిందూ స్మశాన వాటికను కేటాయించేందుకు కృషి చేస్తామన్నారు రాయుడు కాలని టిడిపి నాయకులు రంజిత్ రాయల్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయుడు కాలని ప్రజలు స్మశాన వాటిక లేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు. గతంలో కూడా అనేక మార్లు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ పలితం లేదని పేర్కొన్నారు.

## తాళ్లపూడి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిననామన.

పరమేశ్వరరావు



**తాళ్లపూడి, జులై30, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు లోని లిటరరీ క్లబ్ నందు కొవ్వూరు , దేవరపల్లి, తాళ్లపూడి మండలాలకు లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కొవ్వూరు పెనుమాక. జయ రాజు,దేవరపల్లి కి. పెందుర్తి రామరహిత ,తాళ్ళపూడి మండల లైన్స్ క్లబ్ అధ్యక్షు లుగా నామన. పరమేశ్వర రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే ముప్పిడి. వెంకటేశ్వ రరావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయనమాట్లాతూ నూతనం గా బాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు తాళ్లపూడి మండలానికి గాను అధ్యక్షులుగా ప్రమాణ స్వీకా రం చేసిన నామన పరమేశ్వర రావు మాట్లాడుతూ తనపై ఉంచిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి క్లబ్ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీసభ్యులు జొన్నలగడ్డ .వెంకట సుబ్బరాయచౌదరి,సూరపనేని. చిన్ని, వివిధ హోదాలలో ఉన్న క్లబ్ సభ్యులు , కొటారు.వెంకట్రావు,పాలడుగుల.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## ఒంటిమిట్ట విజయం కోసం నాయకులతో మంతనాలు

**ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్న చమర్తి జగన్ మోహన్ రాజు**

**పలువురి మద్దతు కూడా గడుతున్న వైనం**




**రాజంపేట జూలై 30 (ప్రజా జ్యోతి)** ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నిక నేపథ్యంలో రాజంపేట పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు నాయకులతో మంతనాలు చేస్తూ అభ్యర్థి గెలుపు కోసం ముమ్మరంగా పావులు కదుపుతున్నారు. బుధవారం సాయంత్రం రాసగుడి పల్లె పంచాయతీ, సాలా బాద్ పంచాయతీ కి చెందిన నాయకులతో నల్లగొండ సుబ్బారెడ్డి, చౌడయ్య, రాజా, శ్రీనివాసరాజు, బి లక్ష్మిరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, శివారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, చౌడయ్య, తదితరులతో మంతనాలు చేస్తూ టిడిపి తరఫున నిలబడే అభ్యర్థి విజయానికి విచ్చేయాలని కోరారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే వైసిపి ఆటలు సాగవని, జడ్పిటిసి విజయంలో ఒకే తాటిపైకి టిడిపి నాయకులు వచ్చి పనిచేసి అధిష్టానానికి కానుకగా ఒంటిమిట్ట జడ్పిటిసిని పంపిద్దామని ఆయన తెలియజేశారు

## రైతులు పొలం పిలుస్తోంది కార్యక్రమం ని సద్వినియోగం చేసుకోండి




**గోపవరం 30 జులై( ప్రజా జ్యోతి న్యూస్)** మండల వ్యవసాయ అధికారి విజయరావు ఆధ్వర్యంలో గోపవరం మండలం లోని బేతయపల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం ను బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు వారు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది, ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి సుప్రియ వర్మీకాంపోస్ట్ గురించి వివరించారు అలాగే ఏడిఏ గారు వివిధపథకాల గురించి వివరించారు మీకు ట్రాక్టర్ పనిముట్లు, పట్టలు, స్ప్రేయర్స్ కావాల్సిన వారు మీ రైతు సేవా కేంద్రం లలో పేర్లు నమోదు చేసుకుంటే వచ్చిన వెంటనే తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమం లొ ఏఈఓ లు ఓబయ్య, విజయ్, సర్పంచ్ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు

## వివాహ వేడుక రిసెప్షన్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు మరియు మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి గారు వైఎస్ఆర్సిపి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి గారు.



**రామాపురం జూలై 30 (ప్రజా జ్యోతి)** రామాపురం మండలం లోని చిట్లూరు గ్రామపంచాయతీ ఏకిలపల్లిలో వైయస్సార్ సిపి నాయకులు నాగిరెడ్డి నారాయణరెడ్డి కుమారుడు సాయికుమార్ రెడ్డి, జరుగు చలమారెడ్డి కుమార్తె తేజశ్రీ వివాహ రిషిప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, చిట్లూరు సర్పంచ్ భూమారపు రామంజులు, మాజీ సర్పంచ్ మురళీమోహన్ రెడ్డి గారు వైఎస్ఆర్సిపి స్టేట్ వింగ్ జనరల్ సెక్రెటరీ సురం వెంకటసుబ్బారెడ్డి, హరనాథ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సగినాల శివశంకర్, చిట్లూరు ఓబులేసు, చిట్లూరు నాగార్జున, పోశాల సీతారాం, మల్లెపు రవి ప్రసాద్, పోశాల గంగాధర్, రామచంద్రపు చిన్నరెడ్డయ్య, చిట్లూరు ఓబులేసు, మరియు వైఎస్ఆర్సిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పైనేని వారి వివాహ వేడుకలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు



**పీలేరు జూలై 30 (ప్రజా జ్యోతి)** బుధవారం రోజు రాత్రి పీలేరు టౌన్ తిరుపతి రోడ్డు నందు గల ఎస్ వి ఎస్ ఎస్ కళ్యాణ మండపంలో జరిగిన డి. అబ్బవరం గ్రామం, కమ్మపల్లె వాస్తవ్యులు పైనేని చందు ప్రవీణ్ వెడ్స్ రూప శ్రీ ల వివాహా వేడుకలలో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.

# మదనపల్లె వెలుగు సేవా సంస్థకు జాతీయ స్థాయిలో సేవా ధార్మిక్ అవార్డు

**విజయవంతంగా ముగిసిన అవార్డు కార్యక్రమం**

**మదనపల్లె జూలై 30 (ప్రజా జ్యోతి)** మదనపల్లెలో సేవా మార్గంలో నిలకడగా ముందుకెళ్తున్న వెలుగు సేవా సంస్థకు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 19వ “సేవా ధార్మిక్ అవార్డు” వరించింది. ఈ సందర్భంగా వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రం ఆడిటోరియంలో జూలై 26న అవార్డు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, మానవతావాదులు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాల నుండి ఎన్నికైన సంస్థలలో 1. తమిళనాడు నుండి అక్షయ ట్రస్ట్ , 2. మహారాష్ట్ర నుండి పల్లవి , 3. తెలంగాణ నుండి అభయ ఫౌండేషన్ , 4. ఆంధ్రప్రదేశ్ నుండి ఏకైక ప్రతినిధిగా వెలుగు ఎంపిక కావడం విశేష గౌరవంగా నిలిచింది. అవార్డు స్వీకరణ సందర్భంగా వెలుగు సెక్రటరీ శ్రీ ఉదయ మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ: 1997లో స్థాపితమైన వెలుగు సేవా సంస్థ, ప్రస్తుతం 145 మంది దివ్యాంగులకు, 65 మంది వృద్ధులకు వృద్ధాశ్రమ నిర్వహణ మరియు అనేక సేవా కార్యక్రమాలను ఉచితంగా అందిస్తోంది. “ఈ గౌరవం కేవలం గత 28 సం ఎఎలు గా వెలుగు సేవా యాత్రలో భాగమైన ప్రతి ఉద్యోగస్థులకు , స్వచ్ఛంద సేవకుల కు అంకితం చేస్తున్నాను. ఈ గౌరవం మదనపల్లె ప్రజల సమిష్టి విజయాన్ని సూచిస్తుంది” అన్నారు. 19వ సేవ ధార్మిక అవార్డును లతా రాజా ఫౌండేషన్ (హైదరాబాద్) జూలై 26న ప్రకటించింది. వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమంలో విలక్షణ సేవలందించిన వెలుగు సంస్థను జాతీయ స్థాయిలో గుర్తించి ఈ అవార్డును అందజేశారు. అవార్డు గ్రహీతలకు నగదు బహుమతిగా ?1,00,000/- (1 లక్ష ) రూపాయిలు, శిలాఫలకం, ధ్రువీకరణ పత్రం, అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా, వెలుగు సేవల ప్రారంభోత్సవం గుర్తుగా 07.07.1997 తేదీతో ఉన్న ఒక ప్రత్యేక కరెన్సీ నోట్‌ను వేడుకలో ప్రదర్శించడం ఎంతో ఆవిష్కారాత్మకంగా, ఆహ్లాదకరంగా మారింది. ఇది సంస్థకు




ఉన్న చరిత్రాత్మక ప్రాముఖ్యతను మరోసారి హైలైట్ చేసింది. ఈ సందర్భంగా వెలుగు కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి గారు మరియు కన్వీనర్ భాగ్యలక్ష్మి గారు మాట్లాడుతూ, వెలుగు ప్రయాణంలో ఈ అవార్డు ఒక మైలురాయిగా నిలుస్తోందని . భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవలందించే దిశగా ఇది మాకు మార్గదర్శకంగా నిలుస్తోందని తెలిపారు.

# సిపిఐ అన్నమయ్య జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయండి

**కడప బెంగళూరు రైల్వే లైన్ పనులు మదనపల్లి మీదుగా పుణప్రారంభించాలి**

**బీటీ కళాశాల అభివృద్ధి పేరుతో కళాశాలకు చితిని పెరుస్తున్న పాలకవర్గాలు**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు**

**మదనపల్లె జూలై 30 (ప్రజా జ్యోతి)** సిపిఐ మదనపల్లి పట్టణ మహాసభ ఈరోజు స్థానిక ఎస్టియు కార్యాలయంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప,సాంబశివ పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన అన్నమయ్య జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని,ఈ జిల్లా పాలకుల పదవికాంక్షకు జిల్లా సమగ్రాభవృద్ధి బలవుతుందన్నారు.గత ప్రభుత్వ హయాంలోను,ఇప్పుడు కూటమి ప్రభుత్వం లోను జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని,నీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదని తెగిపోయిన ప్రాజెక్టులు, మరమ్మతులు కూడా చేయలేదని, కడప నుండి రాయచోటి మదనపల్లి మీదుగా బెంగుళూరు రైల్వే లైన్ పనులు ఏమాత్రం ప్రారంభించలేదని, చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పనులు అసంపూర్తిగానే ఉన్నాయని,మదనపల్లి నుండి రామసముద్రం,మదనపల్లి నుండి నిమ్మనపల్లి రోడ్లు చాలా ప్రమాదకరంగా మారాయని, రోజువారి ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని అయిన పాలకులు పట్టించుకోలేదని, ఎన్నికల సందర్భంగా నాయకులు రొడ్డును వెడల్పు చేస్తామని వాగ్దానాలు చేస్తున్నారు తప్ప, అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ రోడ్డు సంగతిమర్చిపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను పి 4 పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తుందని,పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని పూర్తిగా దూరం చేస్తుందన్నారు. బిటి కళాశాల అభివృద్ధి చేస్తామని పైకి చెబుతూనే, ఇంకోవైపు బిటి కళాశాలకు చితిని



పేరుస్తున్నారన్నారు. త్వరలోనే బీటీ కళాశాల పైన పాలకులు మరియు అవినీతి పరులైన కొంతమంది చేస్తున్న కుట్రల పైన సిపిఐ,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి కే మురళి సిపిఐ నాయకులు మాధవ్ రెడ్డి శేఖర్,తిరుమలప్ప,దేవా,ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాయి వ్యాపారస్తులకు లైసెన్స్ లేని వారిపై చర్య తీసుకోవాలి! సిఐటియు, రైతు సంఘం డిమాండ్

**అన్నమయ్య జిల్లా జూలై 30 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో, బొప్పాయి వ్యాపారస్తులు, సెట్లు సిండికేట్ ఐ, బొప్పాయి రైతుల కు ధర తగ్గిస్తున్నారని, లక్షలు, కోట్లలో వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు, మధ్య దళారులు నియంత్రించడానికి లైసెన్సులు లేని వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు పందికాళ్ళ మణి, ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. లైసెన్సు ఉన్న వ్యాపారస్తులు గిట్టుబాటు ధర లేకుండా, ధర తగ్గించి, రైతులను మోసం చేసే వారి లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మధ్య దళారుల యొక్క, మోసాలకు, అడ్డు అదుపు లేదన్నారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద, సోమవారం, బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, సబ్ కలెక్టర్ కోరగా, న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన మరుసటి రోజే, దళారులు సెట్లు సిండికేట్ అయి మంగళవారం మరలా రెండు రూపాయలు తగ్గించారన్నారు. 16 రూపాయల నుంచి, 11 రూపాయలకు ధర తగ్గించారన్నారు, తిరిగి బుధవారం మరల ధర తగ్గించాలని, ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఓ టన్నుపై ఒక రైతు ,18 టన్నులు లోడు పైన ఒకటిన్నర లక్ష రూపాయలు నష్టపోతున్నారన్నారు. మరోపక్క 1000 కేజీలకు, 100కేజీలు సూటు పేరుతో రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతులు, తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సూటు రద్దు చేయాలన్నారు. వ్యాపారస్తులపైన, ప్రభుత్వం నియంత్రణ లేదని, బొప్పాయిరైతులకు కనీసం కిలో25 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మామిడి



రైతులు ఈసారి పలుపు జూసుఫ్యాక్టరీలు సిండికేట్ వల్ల మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రూపాయల సబ్సిడీ ఇంతవరకు రైతు అకౌంట్లో పడలేదు అన్నారు. అధికార పార్టీ కూటమి వారు, ప్రజా ప్రతినిధులు, దీనిపైన స్పందించి, ప్రభుత్వం ఒక నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు వైఖరి మారాలని, కేసులు పెడతామని,రైతులను బెదిరించడం మానుకోవాలని, రైతులను మోసం చేస్తున్న దళారుల పైన చర్యలు తీసుకోవాలని, లేకుంటే నియోజకవర్గంలోని ఐదు మండలాల బొప్పాయి రైతులు రోడ్డు పైకి రావాల్సి వస్తుందని హెచ్చరించారు. సబ్ కలెక్టర్ వై కోమ్ నైదియ దేవి మేడం గారు, రైల్వే కోడూరులో, రెండు రోజుల్లో, రైతులు, వ్యాపారస్తులతో, మార్కెటింగ్ అధికారులతో, జాయింట్ మీటింగ్, ఏర్పాటు చేస్తామని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, వైఆదినారాయణ, తుంగ శివకృష్ణ, మన్నూరు విశ్వనాథరెడ్డి, తిరుమల చరణ్, ఈర్ల. ఈశ్వరయ్య, వై. ప్రేమ్ చంద్, తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి

**జగిత్యాల :** పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ సంవత్సరం గడిచిన 6 నెలలో అన్ని పోలీస్ స్టేషన్లు మరియు ఇతర కార్యాలయాల పనితీరుపై, అన్ని రకాల నేరాల హెచ్చుతగ్గులపై ఎస్పీ సమీక్షించారు.గత సంవత్సరంతో పోలిస్తే ఏ నేరాలు పెరిగాయో వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపైనా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గడిచిన ఆరు నెలల్లో పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న ఆరు నెలల్లో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పీ లు, సి.ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా మహిళల భద్రతే లక్ష్యంగా పని చేయాలని మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ,ఎలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్




సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని అన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సీతారామ సమేత అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి



**పీలేరు, జులై 30 (ప్రజా జ్యోతి)** బుధవారం రోజు సాయంత్రం మండలంలోని గాలివారిపల్లి గ్రామంలో నూతనంగా వెలిసినటువంటి శ్రీ శ్రీ శ్రీ సీతారామ సమేత అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు మహా కుంభాభిషేకం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పాల్గొని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రి గారికి గ్రామ ప్రజలు బాణసంచాలు, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు..

## టీసీఎస్ లేఆఫ్స్ వేళ.. ఇన్ఫోసిస్‌లో 20 వేల ఉద్యోగాలంటూ కీలక ప్రకటన

**హైదరాబాద్ :** భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించి ఉద్యోగులకు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది కల్లా తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం అంటే దాదాపు 12,200 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. టీసీఎస్‌లో ఉద్యోగుల తొలగింపు వేల దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది సుమారు 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. ఓ జాతీయ మీడియాతో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 17 వేల మందికిపైగా ఉద్యోగులను నియమించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కంపెనీ ఎక్కువగా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే భారీగా హైరింగ్‌కు సిద్ధమవుతున్నామని సీఈఓ తెలిపారు. ‘ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే 17 వేల మందికి పైగా నియమించుకున్నాం. మొత్తం 2025 సంవత్సరానికి 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని భావిస్తున్నాం. కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ మార్పులు, తదితర రంగాల్లో ఇన్ఫోసిస్ ఇప్పటికే పెట్టుబడులు పెట్టింది. ఇప్పటివరకు సంస్థ దాదాపు 2.75 లక్షల మంది ఉద్యోగులకు వివిధ స్థాయిల్లో డిజిటల్, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చింది’ అని సీఈఓ వెల్లడించారు.

## ఎపిలో మద్యం స్కామ్.. రంగారెడ్డిలో నగదు డంప్ పట్టివేత

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో మరో సంచలనం వెలుగులోకి వచ్చింది. అక్రమ మద్యం నగదు డంప్‌ను ఎపి సిట్ అధికారులు పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలో నగదును ఎపి సిట్ అధికారులు పట్టుకున్నారు. సులోచన ఫార్మ్స్ గెస్ట్‌హౌజ్‌లో 12 అట్టపెట్టెల్లో దాచిన రూ.11 కోట్ల నగదును పట్టుకున్నారు. రాజ్ కసిరెడ్డి సూచనల మేరకు నగదును 12 బాక్సుల్లో ఉంచినట్టు గుర్తించారు. నిందితుడు వరుణ్ పురుషోత్తమ్ వాంగ్మూలం ఆధారంగా ఎపి సిట్ సోదాలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో ఎ40గా వరుణ్ పురుషోత్తమ్ ఉన్నాడు. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ ప్రాతపైనా విచారణ చేస్తున్నారు. రాజ్ కెసి రెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదును 12 అట్ట పెట్టెలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్టు అధికారులు గుర్తించారు. వరుణ్ పురుషోత్తమ్ నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ లో రూ.3500 కోట్ల పైగా అక్రమాలు జరిగినట్టు అధికారులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

**అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఆదేశం**

**హైదరాబాద్ :** ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టి పెట్టుకొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు. దినోత్సవ వేడుకలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల గౌరవం మరియు వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## భార్య సహజీవనం తట్టుకోలేక..

**నల్గొండ :** వివాహేతర సంబంధాలు పచ్చని కాపురాల్లో చిచ్చు పెడుతున్నాయి. తమ సంబంధానికి అడ్డుగా ఉన్నారన్న కారణంతో.. దారుణాలకు పాల్పడుతున్నారు.. ఈ అక్రమ సంబంధాలు చివరకు దాడులు, హత్యలకు దారితీస్తున్నాయి. ఇలాంటి ఘటనలో కుటుంబాలు చిన్నాభిన్నం అవ్వడంతోపాటు.. బాధితుల బిడ్డలు అనాధలుగా మారుతుండడం అందరిని కలవరపెడుతోంది. వివాహేతర సంబంధం పెట్టుకున్న భార్య, ప్రియుడిపై.. భర్త కత్తులతో దాడి చేసిన ఘటన తెలంగాణలో కలకలం రేపింది. వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన నాగబోయిన రవి, లావణ్యలకు 15 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. తొలుత వీరి సంసారం సాఫీగా సాగినప్పటికీ కొంత కాలంగా కుటుంబంలో గొడవలు ప్రారంభ మయ్యాయి. ఇదే గ్రామానికి చెందిన రవి ఫ్రెండ్, క్లాస్ మెట్ అయిన శంకర్ తో లావణ్య వివాహేతర సంబంధం పెట్టుకుంది. శంకర్ కు కూడా ఆల్రెడీ మ్యారేజ్ అయింది. దీంతో కుటుంబంలో గొడవలు తీవ్రమయ్యాయి. వివాహేతర సంబంధం మానుకోవాలంటూ భార్యను హెచ్చరించాడు. ఈ క్రమంలోనే.. మూడేళ్ల క్రితం తల్లి గారి ఇంటికి అని చెప్పి పిల్లలతో వెళ్ళిన లావణ్య భర్త రవిని వదిలేసింది. దీంతో ఎనిమిది నెలల క్రితం రవి కూడా రెండో వివాహం చేసుకున్నాడు. అయితే కొద్ది రోజుల క్రితం లావణ్య.. పిల్లలతో కలిసి యాదాద్రి జిల్లా భువనగిరి మండలం





# సరికొత్త అందాలతో మెరిసిన ఖుషి కపూర్..

## ఆ విషయంలో మేము పాస్ అయ్యాం : నాగవంశీ

'ఈమధ్య కాలంలో సినిమాలకు ఓపెనింగ్స్ రాబట్టడం పెద్ద ఛాలెంజ్ అయిపోయింది. ఆ పరంగా చూస్తే మేము(కింగ్‌డమ్) పాస్ అయ్యాం. బుకింగ్స్ బాగున్నాయి. మంచి వసూళ్లతో సినిమా ఘన విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను'అన్నారు నిర్మాత సూర్యదేవర నాగవంశీ. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే హీరోహీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్ కీలక పాత్ర పోషించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నాగ వంశీ మాట్లాడుతూ.. 'ఇది పూర్తిస్థాయి యాక్షన్ చిత్రం కాదు. గౌతమ్ తిన్ననూరి శైలి ఎమోషన్స్ ఉంటాయి. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే అంశాలతో తెరకెక్కిన గ్యాంగ్ స్టర్ డ్రామా ఇది. ఈ సినిమా కోసం సెట్స్ వేయలేదు. ఎక్కువ భాగం రియల్ లొకేషన్స్ లో షూట్ చేశాం. మా టీమ్ పడిన కష్టం మీకు తెర మీద కనిపిస్తుంది." అన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'జెర్సీ' సినిమా తీసిన గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' ఇది. ఈ చిత్రంలో భావోద్వేగాలు కట్టిపడేస్తాయి. చరిత్రలో ఏ యుద్ధం చూసుకున్నా.. కుటుంబం కోసమో, పుట్టిన నేల కోసమో, ప్రేమ కోసమో ఉంటుంది. ఈ యుద్ధం కూడా అలాంటిదే. కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుంది. సినిమా మొదలైన రెండు నిమిషాలకే ప్రేక్షకులు 'కింగ్‌డమ్' ప్రపంచంలోకి వెళ్తారు. థియేటర్ కి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం మంచి అనుభూతిని ఇస్తుంది." అన్నారు. 'విజయ్ లాంటి నటుడితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని భాగ్యశ్రీ బోర్సే అన్నారు.



## హీరో, దర్శకుడు నన్ను ట్రై చేశారు..
### నిత్యా మీనన్ షాకింగ్ కామెంట్స్

మల్టీటాలెంటడ్ యాక్టర్స్‌లో నిత్యా మీనన్ ఒకరు. అలామొదలైంది సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు ఆ తర్వాత చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో సినిమాల స్పీడ్ తగ్గించింది. స్లో అండ్ స్టడీగా సినిమాలు చేసుకుంటూ వెళుతుంది. 'అలా మొదలైంది' నుంచి 'భీమ్లా నాయక్' వరకూ విభిన్న పాత్రలతో ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ రీసెంట్‌గా తమిళ స్టార్ విజయ్ సేతుపతితో కలిసి సార్ మేడమ్ అనే చిత్రం చేసింది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు తెలియజేస్తుంది. నిత్యా మీనన్, విజయ్ సేతుపతి జంటగా నటించిన సార్ మేడమ్ చిత్రం తమిళంతో పాటు తెలుగులో కూడా విడుదల కాబోతోంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో, సత్య జ్యోతి ఫిల్మ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. ఆగస్టు 1న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో నిత్యా మీనన్ పాల్గొంది. ఈ సందర్భంగా పెళ్లిపై ఆమెకు ప్రశ్న ఎదురైంది. దానికి సమాధానంగా నన్ను విజయ్ సేతుపతి గారు, దర్శకుడు పాండిరాజ్ గారు చాలా ట్రై చేశారు" అని నవ్వుతూ చెప్పింది. అయితే ఇది కొంచెం డబుల్ మీనింగ్‌గా అనిపించడంతో వెంటనే విజయ్ సేతుపతి జోక్యం చేసుకొని.."సరిగ్గా చెప్పు.. వేరే అర్థాలు వస్తాయి!" అని అన్నారు. దీనిపై వెంటనే నిత్యా క్లారిటీ ఇచ్చింది. "అయ్యో, నేను అలా అనలేదు! పెళ్లి విషయంలో వాళ్లు నన్ను మోటివేట్ చేస్తూ ఉండేవాళు అని చెప్పాలనుకున్నాను" అని వివరణ ఇచ్చింది. ఈ సంఘటనతో అక్కడున్నవారంతా తెగ నవ్వేశారు. ఇక ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది నిత్యా మీనన్ ఇప్పటివరకు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పలు హిట్ చిత్రాల్లో నటించి మంచి పేరు తెచ్చుకుంది. ఆమె 6 భాషల్లో మాట్లాడగలదనే టాక్ కూడా ఉంది. విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ ఇద్దరికీ తెలుగు ప్రేక్షకుల్లో భారీ ఫాలోయింగ్ ఉంది. అందుకే 'సార్ మేడమ్' సినిమా తెలుగులో కూడా మంచి రెస్పాన్స్ పొందే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది.




## విజయ్ దేవరకొండతో మరోసారి రష్మిక?

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. కింగ్‌డమ్ సినిమాతో విజయ్ గురువారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక విషయానికి వస్తే.. ప్రస్తుతం మైసా అనే చిత్రంలో నటిస్తుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com